
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 17, అక్టోబర్ 2023 16 పేజీలు





## సంతానలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మవారు

-సామూహిక కుంకుమ పూజలు నిర్వహించిన మహిళా భక్తులు

16వ పేజీలో...



2వ పేజీలో...

# నేను లేని టైం చూసి గజ దొంగల్లా.. దూరారు

**రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

నేను బీ ఫాం తీసుకోవడానికి హైదరాబాద్ వెళ్తే ఇక్కడ కొందరు ముఠాగా ఏర్పడి గజదొంగల వలే ఖమ్మంలో దూరి, కొందరిని కాంగ్రెస్‌లోకి చేర్చుకుంటే మీరు గెలిచినట్టు కాదని రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ చురకలు అంటించారు. సోమవారం యువ నాయకుడు పారా ఉదయ్ ఆధ్వర్యంలో ముస్తఫా నగర్ సెంటర్ నుండి పెద్ద ఎత్తున మోటార్ సైకిల్స్‌తో ర్యాలీ చేపట్టారు. పారా ఉదయ్‌కుమార్‌తో పాటు 200 మంది యువత మంత్రి పువ్వాడ, ఎంపి వద్దిరాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పారా నాగేశ్వరావు, పారా శ్రీనివాస్, సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో

తప్పుడు ప్రచారాలతో నా పేరు ప్రస్తావిస్తే చెప్పుతో కొడతా : మేయర్

పారా ఉదయ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, చేరికలు



ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై పటిష్ట

# పర్యవేక్షణ ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై పటిష్ట పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం నుంచి ఎన్నికల ప్రపర్తనా నియమావళి అమలుపై అన్ని శాఖల అధికారుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.



16 లో..



గుండెపోటుతో మృతిచెందినట్లు నిర్ధారించిన వైద్యులు

2009-2014లో భద్రాచలం ఎమ్మెల్యేగా పనిచేసిన సత్యవతి

కుంజా సత్యవతి మృతిపట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం

ఎమ్మెల్యే పొదెం వీరయ్య, వివిధ పార్టీ నాయకుల నివాళులు

# మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి కన్నుమూత

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ భద్రాచలం డివిజన్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి(52) సోమవారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. ఆదివారం అర్ధరాత్రి ఆమెకు తీవ్రమైన ఛాతి నొప్పి రావడంతో కుటుంబసభ్యులు భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అప్పటికే ఆమె మృతిచెందిందని కుటుం బసభ్యులకు తెలిపారు. ఆమె మరణ వార్త విన్న భద్రాచలం డివిజన్‌లో విషా దఛాయలు



2వ పేజీలో...



5వ పేజీలో...

## బీఆర్ఎస్ పథకాల కాపీనే కాంగ్రెస్ గ్యారంటీలు

మధిరలో కమల్‌రాజ్ గెలుపును కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం

మంత్రి పువ్వాడ, ఎంపీ నామా

## రూ.13 లక్షల నగదు స్వాధీనం

16వ పేజీలో...

8వ పేజీలో...



# కాంగ్రెస్‌తో జెడ్పీటీసీ వెంకటరెడ్డి కటీఫ్

- పార్టీకి రాజీనామా చేసిన కొనకండ్ల
- కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసేందుకు ఇంకా కొందరు ముఖ్య నాయకులు ఉన్నట్లు వెల్లడి
- కష్టాల్లో చంద్రుగొండ మండల కాంగ్రెస్

## దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్



16వ పేజీలో...

## నేను లేని సమయం చూసి గజదొంగల్లా ఖమ్మంలో దూరారు

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. యువతకు మంచి అవకాశాలు రావాలంటే అందుకు బీఆర్ఎస్ పీఓ పార్టీ గొప్ప వేదిక అని అన్నారు. నేడు యువత బీఆర్ఎస్ ప్రభుత్వంనే కోరుకుంటుందన్నారు. యువతకు కేసీఆర్ అనేక విధాలుగా అనేక పరిశ్రమలు, ఐటీతో పాటు స్వయం సహాయ రుణాలు, రాజకీయాలు, వివిధ రంగాల్లో విరివిగా అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. ఆదివారం బీ ఫార్మ్ తిస్కోడానికి హైదరాబాద్ పోతే బందిపోటు దొంగల్లా ఖమ్మంలో చొరబడి ఒకరిద్దరిని కాంగ్రెస్‌లో చేర్చుకుని అదేదో పెద్ద విజయం అన్నట్లు సోషల్ మీడియాలో పెడితే అయిపోయిందా అని అన్నారు. నా మీద పోటీ చేసిన ఆయనను ఓడించిన అని, మళ్ళీ ఒడిస్తా అని, అదేం పెద్ద విషయం కాదని, రానున్న రోజుల్లో అదే జరుగుతుందని అన్నారు. ఎవరెన్ని కుట్రుల చేసినా, ఎవరెన్ని ఎత్తులు వేసిన చివరకు ఒడేది కాంగ్రెస్ పార్టీ అని, విజయ తీరాన్ని తాకేది బీఆర్ఎస్ పార్టీయే అని గుర్తుంచుకోవాలని అన్నారు. అనంతరం మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరాభివృద్ధిలో శక్తివంచన లేకుండా పని చేసిన మంత్రి పువ్వాడ వెంటే నడుస్తామని అన్నారు. మా తుది శ్వాస వరకు అజయ్‌తోనే మా ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నాం అని తప్పుడు ప్రచారాలు చేస్తే వారు ఎవరైనా సరే చెప్పుతో కొడతామని హెచ్చరించారు. టీ కకోసం వస్తున్నాం అని ఫోన్లు చేస్తున్నారు, టి త్రాగడానికి బయట షాపులు చాలా ఉన్నాయని అక్కడ తాగండి అని, మా ఇంటికి రావొద్దు అని హితువు పలికారు. చిల్లర రాజకీయాలు చేసి డబ్బులు పెట్టి కొంటాం అంటే ఇక్కడ ఎవరు సిద్ధంగా లేరన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్న గుర్తింపు కాంగ్రెస్‌లోకి వస్తే వస్తదా, సగ్గు పడండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు మక్బూల్, నాయకులు అమరగాని వెంకటేశ్వర్లు, పొన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి కన్నుమూత



(మొదటి పేజీ తరువాయి..)

కమ్ముకున్నాయి. భద్రాచలం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేసి నియోజకవర్గంలో అందరికి సుపరిచితురాలుగా ఉన్న ఆమె అకాల మృతి చెందడంతో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుంజా సత్యవతి రాజకీయ తొలి ప్రవేశంలో సీపీయం పార్టీలో చేరి అనేక ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని సీపీయం పార్టీ నాయకత్వ దృష్టిలో పడ్డారు. 1990వ సంవత్సరంలో భద్రాచలం మండలంలో ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొంది ఎంపీపీగా కొనసాగారు. ఆనాటి నుండి సీపీయం పార్టీలో అనేక ఉద్యమాల్లో పాల్గొంటూ భద్రాచలం డివిజన్ ఐద్వా కార్యదర్శిగా కొనసాగారు. మహిళా సమస్యల పట్ల ప్రభుత్వాలతో పోరాడి మహిళలను చైతన్య వంతం చేసిన నాయకురాలిగా నిలిచారు. కాల క్రమేణా సీపీయం పార్టీ నాయకత్వంతో విభేధించి ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2009వ సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో నిలబడి రాజశేఖర్‌రెడ్డి ప్రజా ఉధృతిలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆమె భద్రాచలం ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఏజెన్సీలోని అనేక సంక్షేమ అభివృద్ధి పనులను చేపట్టారు. ఏజెన్సీలోని అంతర్గత రహదారులు, భద్రాచలం నుండి వెంకటాపురం ప్రధాన రహదారి వెడల్పు, ఆశ్రమ పాఠశాలల ఏర్పాటు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాల్లో కీలక పాత్ర పోషించారు. వై.ఎస్ మృతి అనంతరం వై.ఎస్ కుమారుడు స్థాపించిన వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరి జగన్మోహన్‌రెడ్డికి మద్దతు తెలిపారు. అనంతరం కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో తిరిగి మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో సత్యవతి చేరింది. 2014వ సార్వత్రిక ఎన్నికల్లో రెండవ సారి భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి ఆమె కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అసెంబ్లీ మహిళా శిశు సంక్షేమ శాఖ కమిటీ, ఎస్టీ కమిటీ, ఎంప్లాయిమెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలుగా పనిచేశారు. 2014వ సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైన అనంతరం ఆమె కాంగ్రెస్ పార్టీకి దూరమైంది. అనంతరం భారతీయ జనతా పార్టీలో జాయిన్ అయ్యి 2018 సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుండి బీజేపీ పార్టీ అభ్యర్ధిగా బరిలో దిగి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం ఆమె భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా భద్రాచలం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్‌గా కొనసాగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో మరొకసారి





భద్రాచలం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్ధిగా పోటీలో దిగడానికి ఆమె సిద్ధమయ్యారు. ఇంతలోనే ఆమె అకస్మాత్తుగా మృతిచెందడం భారతీయ జనతా పార్టీ శ్రేణులతో పాటు వివిధ పార్టీ రాజకీయ నాయకులకు సైతం దిగ్భ్రాంతికి గురయ్యారు.

### -కుంజా సత్యవతి మృతిపట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం

భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి అకాల మృతి పట్ల హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో అంకిత భావంతో పనిచేసి బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదల గురించి, గిరిజన సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకురాలని, జాతీయ భావాలతో ప్రజల సేవే లక్ష్యంగా ఆమె పనిచేశారని, తనకు అత్యంత ఆత్మీయురాలని గవర్నర్ గుర్తుచేసుకున్నట్లు, సత్యవతి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టకాలంలో వారి కుటుంబసభ్యులకు తట్టుకోవడానికి భగవంతుడు శక్తిని ప్రసాదించాలని ప్రార్ధిస్తున్నట్లు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపాన్ని గవర్నర్ వ్యక్తి గత కార్యదర్శి కైలాస్ నాగేష్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

### -సత్యవతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే వీరయ్య, పలు పార్టీల నాయకులు

కుంజా సత్యవతి భౌతికకాయాన్ని భద్రాచలం పట్టణంలోని ఆమె స్వగృహం నందు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె భర్త కుంజా ధర్మను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగం శ్రీను, చింతిరేల రవికుమార్, బోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, సరెళ్ళ నరేష్, భూక్యా రంగా తదితరులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి డా. తెల్లం వెంకట్రావు కుంజా సత్యవతి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యెర్రం రాజు బెహరా, మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, పలువురు బీజేపీ నాయకులు, సీపీయం పార్టీ రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్, మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, ఎం.బీ.నర్సా రెడ్డి, గడ్డం స్వామి, సీపీఐ పార్టీ రాష్ట్ర నాయకులు రావులపల్లి రాంప్రసాద్, తమ్మళ్ళ వెంకటేశ్వర్లు, అకోజు సునీల్, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం, కోనేరు రాము, అభినేని శ్రీనివాసరావు, సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డిలతో పాటు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంఘ సేవకులు, ప్రజలు కుంజా సత్యవతి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## పోలీస్ గ్రీవేన్స్‌లో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారంరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25మంది అర్జీదారులతో నేరుగామాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారంరోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యలపైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయంజరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## అట్టహాసంగా ముగిసిన జోనల్ గేమ్స్

*డిండి, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

సోమవారం డిండిలోని ఆర్‌పిఆర్‌పి గురుకుల పాఠశాలలో నాలుగు రోజులు నుండి నిర్వహించిన జోనల్ నైన్ గేమ్స్ ఈరోజు ముగిసాయి ముఖ్యఅతిథిగా అడిషనల్ సెక్రటరీ హనుమంతునాయక్ విచ్చేశారు. వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను చాంపియన్స్ ట్రోఫీని అందజేశారు. వారిలో అథ్లెటిక్స్ ఇండివిడ్యువల్ అండర్ 17 ఛాంపియన్ నక్షత్ర డిండి అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్ డిండి అథ్లెటిక్స్ అండ్‌గేమ్స్ అండర్ 19 ఇండివిడ్ ఛాంపియన్ భానుప్రియ ఓవరాల్ ఛాంపియన్ డిండి అథ్లెటిక్ అండ్ గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్ డిండి అథ్లెటిక్స్ అండర్ 14 ఇండివిజువల్ ఛాంపియన్ లక్ష్మీప్రసన్న జివిగుడెం ఓవరాల్ ఛాంపియన్ జిగూడెం అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్ నడిగూడెం గెలుపొందారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ హనుమంత్‌నాయక్‌తోపాటు ఆర్‌సిఓ అరుణకుమారి, స్థానిక ప్రిన్సిపల్ పద్మ, వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి, జెవిపి మధు బిందు, జోనల్ స్పోర్ట్స్ ఇంచార్జ్ జ్యోతిర్మయిదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డిండి జ్యోతి, ప్రిన్సిపాల్‌లు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారాన్ని షూరూ చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి

*నకిరేకల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సోమవారం నకిరేకల్ పట్టణంలోని కనకదుర్గ, శివాలయాల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నకిరేకల్‌లో బిఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.

## వరిధాన్యం కొనుగోలుకు మిల్లర్లు సహకరించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

వానాకాలం 2023-24 సీజన్‌కు వరి ధాన్యం కొనుగోలుకు సహకరించాలని మిల్లర్ లను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అధికారులు, మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్లతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 వానాకాలం దాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా సెంటర్లకు గన్ని బ్యాగుల సరఫరా ప్రాధాన్యత క్రమంలో పంపిస్తున్నామని తెలిపారు. ధాన్యం కుప్పలు ఉన్న దగ్గర మెయిచారైజ్ వచ్చే వరకు ఆర పెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ప్యాడి క్లీనర్స్ ద్వారా తూర్పారబట్టాలని తెలిపారు. మిల్లర్ల వద్దకు ధాన్యాన్ని పంపకముందే శుద్ధి చేసి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాన్యం కొనుగోలుకు వ్యవసాయ శాఖ ఏఈవోలు క్షేత్రస్థాయిలో సహకరించి సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. గన్నీబ్యాగుల కొరకు పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ను, మాయిచ్చరైజు, వేయింగు మిషలన్‌లు, టార్పాలిన్ల కోసము మార్కెటింగ్ ఏడీని సంప్రదించాలని తెలిపారు. మిల్లర్లు ధాన్యం అన్‌లోడ్‌కు అవసరమైన గోదాములను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా లారీలు వచ్చినవి వచ్చిన వెంటనే హమాలీల ద్వారా దింపుకోవాలని కోరారు. గంటల తరబడి లారీలను వేచి ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సరఫరా చేస్తున్నా లారీ కాంట్రాక్టర్లు విధిగా ధాన్యాన్ని లారీలో లోడ్‌చేశాక టార్పాలైన్లను కప్పాలని సూచించారు. పెండింగ్ సి.ఎం.ఆర్ నిర్దేశిత సమయంలో డెలివరీ చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నా భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిపై చర్యలు తీసుకోండి

## -నాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి-బాధితుడు బానోతు మాన్య

ఖమ్మం, ప్రభాతవార్త

తన భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని, తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని ఖమ్మం రూరల్ మండలం చిన్నతండాకు చెందిన బానోతు మాన్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 40 సంవత్సరాలుగా ఉన్న ఆస్తి తగాదాలను అడ్డుపెట్టుకుని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి రెవెన్యూ అధికారుల సహకారంతో నకిలీ పాస్ పుస్తకాలు, పొజిషన్ సర్టిఫికెట్లు సృష్టించి అధికార పార్టీ అండదండలతో దౌర్జన్యంగా, ఆక్రమంగా తన



భూమిని ఆక్రమించాలని చూస్తున్నారని వాపోయారు. కోర్టులో కేసు నడుస్తుండగా వీరికి పాస్‌పుస్తకాలు, పొజిషన్ సర్టిఫికెట్లు ఎలా ఇచ్చారని, ఇచ్చిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చాలాసార్లు బెదిరించి దాడి చేయించారని అలాగే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి నుంచి తనకు రక్షణ కల్పించి, తన భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే విచారణ జరిపి రికార్డులు పరిశీలించి తనకు చేయాలని కలెక్టర్‌ను, ఖమ్మం రూరల్ తహసీల్దార్‌ను, ఆర్ఐను, ఏదులాపురం వీఆర్ఓను వేడుకున్నారు. ఎలాంటి సంబంధం లేని కొందరు సిండికేట్‌గా ఏర్పడి తమ ఆస్తులు అమ్ముకోవాలని చూస్తున్నారని ఆరోపించారు.

# ప్రజా సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

### గడపగడపకు బీఆర్ఎస్ పథకాలు ప్రచారం చేసిన చైర్మన్



సత్తుపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :

వచ్చే నెలలో జరగనున్న ముందస్తు ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేపట్టిన బీఆర్ఎస్ పథకాలను మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం గడపగడపకు ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ, సహకారాలతో సత్తుపల్లి మున్సిపాలిటీలో రూ. 100 కోట్లకు పైగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ప్రభుత్వ పథకాలను 14వ వార్డు గాంధీనగర్‌లో గడపగడపకు ప్రచారం చేస్తూ చైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. 9 రోజులుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని, ఇక్కడ ప్రతి ఇంటికి కనీసం ఒక వ్యక్తికి సంక్షేమ పథకం పొందారని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజల మధ్య ఉండి పని చేసే ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను గెలిపించేందుకు మనమంతా ఐక్యంగా కారు గుర్తుపై ఓట్లు వేయాలనిచైర్మన్ మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జి.రాఘవేంద్రరావు, బీఆర్ఎస్ పట్టణ, అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు,బీఆర్ఎస్ నాయకులు మేకల నర్సింహారావు, గోపి, మణికంటి శ్రీను, చింతల సత్యనారాయణ, పర్వతనేని వేణు, రాజ్ కుమార్, జొన్నలగడ్డ కృష్ణ, నల్లగట్ల జీవన్‌రావు, కోఆప్షన్ సభ్యులు తడికమళ్ల ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలలో నగదు సీజ్

అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 16, ప్రభాతవార్త

ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని బూర్గుడెం వద్ద ఏర్పాటు చేసిన



చెక్‌పోస్టులో సోమవారం ఎటువంటి ఆధారాలు లేకుండా వెంట తీసుకువెళుతున్న నగదును ఎస్సై సాహినా సీజ్‌చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఎన్.టి.ఆర్ జిల్లా, విసన్నపేట గ్రామం నుండి కొత్తగూడెంవైపు వెళుతున్న కారును తనిఖీ చేయగా కారులో ఉన్న 2 లక్షల 88 వేల రూపాయల నగదుకు ఎటువంటిఆధారాలు చూపకపోవటంతో హవాలా నగదుగా భావించి సీజ్ చేయటం జరిగిందన్నారు. 50 వేల కన్నాఎక్కువ నగదుకు తప్పని సరిగా ఆధారాలు చూపాలని, లేదంటే ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు వాటినిసీజ్ చేయటం జరుగుతుందని, ప్రజలు తమకు సహకరించాలని ఆమె కోరారు.

# బోనకల్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నగదు స్వాధీనం



బోనకల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా కారులో తరలిస్తున్న రూ2,88,910 నగదును బోనకల్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. బోనకల్ ఎస్ఐ బి.సాయికుమార్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు వద్ద చేపట్టిన తనిఖీల్లో ఈ నగదు లభించగా సీజ్ చేసి ఖజానాకు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పండువారిగూడెం వద్ద రోడ్డు ప్రమాదం



అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పండువారిగూడెం గ్రామ సమీపంలో టాటా ఏసి వాహనం ప్రమాదానికి గురైంది. ఏపిలోని వేలేరుపాడుకు చెందిన నలుగురు టాటా ఏసిలో ప్రయాణిస్తుండగా పండువారిగూడెం వద్ద రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఓ మహిళ తలకు తీవ్ర గాయం కాగా స్థానికంగా ప్రథమ చికిత్స జరిపి అశ్వారావుపేట వైద్యశాలకు తరలించారు.

# నేరాలు-దారుణాలు

## అత్యంత భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రి పూజలు





మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16 :

మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం భక్తులు అమ్మవారిని దర్శించుకుని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శరన్నవరాత్రిలో భాగంగా సోమవారం శ్రీ గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. మండలంలోని పీవీ కాలనీ, గుట్టమల్లారం, బీటీపీఎస్ నందు, పట్టణంలోని కాళీమాత ఏరియాలో విజయదశమి సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## జూబ్లిహిల్స్ ఏసిపికు పితృవియోగం



తల్లాడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన కట్టా హరిప్రసాద్ తండ్రి శంకరయ్య (80) సోమవారం మృతిచెందారు. కట్టా హరిప్రసాద్ ప్రస్తుతం హైద్రాబాద్‌లోని జూబ్లిహిల్స్ ఏసిపిగా విధులు నిర్వహిస్తుండగా మరో సోదరుడు కట్టా రామ్ ముద్దునూరు పంచాయితీలో బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. శంకరయ్య గ్రామంలో ప్రముఖ రైతుగా కొనసాగారు. ఆయనకు ముగ్గురు కుమారులు ఉండగా, మరణ వార్త తెలియగానే పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శంకరయ్య పార్థీవదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. శంకరయ్య మరణంతో రంగాపురంలో విషాదం నెలకొంది.

## రూ.2.25లక్షల విలువైన గంజాయి పట్టివేత



ఇల్లందు,అర్బన్,అక్టోబర్16,ప్రభాతవార్త:

ద్విచక్రవాహనంలో అక్రమంగ తరలిస్తున్న 9 కిలోల గంజాయిని టాస్కాఫోర్స్ అధికారులు మంళవారం కరెంటాఫీసు వద్ద పట్టుకున్నారు.ఇందుకుసంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆబ్కారి అధికారు ఆదేశానుసారం జిల్లా టాస్కాఫోర్స్ బృందం,ఇల్లందు ఎక్సైజ్ అధికారులుసంయుక్తంగా వాహనాలు తనిఖీ చేయగా హీరో డ్యూ ద్విచక్రవాహనంలో ఎండిన 9 కిలోల గంజాయిని గుర్తించినట్లు టాస్కఫోర్స్ అధికారి కరం చంద్‌తెలిపారు.దీని విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.2.25 లక్షల వరకు ఉంటుందన్నారు.వరంగల్ జిల్లాకు చెందిన సాయిక్రిష్ట,నర్సయలుగా గుర్తించారు. వాహనం,పట్టబడిన సరుకును సీజ్ చేసి వాహనం, వీటిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో జిల్లా, ఎక్సైజ్ అదికారులు,సిబ్బంది పాల్గొన్నారు.


### పేరు మార్పు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మర్రికుంట గ్రామానికి చెందిన పొడియం జ్యోతమ్మ W/O వేణు వయస్సు 38సం॥ అను నేను నా యొక్క పేరును పొడియం జ్యోతిగా మార్చుకొనుచున్నాను. 16/10/2023వ తేదీన అఫిడవిట్ ప్రకారం లాయర్ నర్మద గారి ద్వారా పేరు మార్చుకోవడం జరిగింది.




# ఆదివాసీ మహిళల్లో చైతన్యం నింపిన కుంజా సత్యవతి



**-మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి అకాల మృతితో దిగ్భ్రాంతి చెందిన దుమ్ముగూడెం మండల ప్రజలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి (52) అకాల మృతితో దుమ్ముగూడెం మండల ప్రజలు దిగ్భ్రాంతి చెందారు. కుంజా సత్యవతి రాజకీయ అరంగ్రేటంలో సీపీయం పార్టీలో ఉండి ఐద్వా డివిజన్ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో దుమ్ముగూడెం మండలంలోని మహిళల్లో చైతన్యవంతం తీసుకువచ్చారు. ఆనాటి ప్రభుత్వంపై అనేక పోరాటాలు ద్యమాలు నిర్వహించి మహిళ హక్కులు, చట్టాలు అమలుపై దుమ్ముగూడెం మండల మహిళల్లో చైతన్యం నింపి ధైర్యంగా పోరాట పటిమను మహిళల్లో కలుగజేసిన ఘనత కుంజా సత్యవతికి దక్కుతుంది. కుంజా సత్యవతి భర్త సీపీయం పార్టీలో ఉండి దుమ్ముగూడెం జడ్పీటీసీగా పనిచేసిన కాలంలో ఆమె దుమ్ముగూడెం మండలంలోని తరుచూ పల్లెల్లో పర్యటించి ఆదివాసీ హక్కులు, చట్టాలు, మహిళా హక్కులు, చట్టాలపై మహిళల్లో అవగాహన కల్పించారు. ఆమెకు అకస్మికంగా గుండెపోటుతో మృతిచెందడంతో దుమ్ముగూడెం మండల ప్రజలు ఉలిక్కిపడ్డారు. భద్రాచలం ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో దుమ్ముగూడెం మండలానికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చారు. దుమ్ముగూడెం మండలంలో అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్న పరిస్థితుల్లో మండలానికి 22 అంతర్గత రహదారుల నిర్మాణానికి నిధులను తీసుకువచ్చి మారుమూల ప్రాంతాల్లో రహదారులు నిర్మించారు. అలాగే ఆమె ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఆదివాసీ విద్యార్థుల కోసం ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా ఆశ్రమ పాఠశాలలను నిర్మించారు. అలాగే దుమ్ముగూడెం మండల రైతులకు వరప్రదాయిని అయిన తాలిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువ మరమ్మత్తు పనులకు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి మరమ్మత్తులను చేపట్టారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేకమంది పేదలకు సుమారు 8వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించిన ఘనత కుంజా సత్యవతికి దక్కుతుంది. అలాగే ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా అందుతున్న త్రాగునీరు తొలుత పర్ణశాల వద్ద వాటర్ ట్యాంకు నిర్మించి దుమ్ముగూడెం మండల ప్రజలకు త్రాగునీటి సమస్య తీర్చేందుకు ఆమె కృషి చేశారు. ఇలా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఆమె ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో దుమ్ముగూడెం మండలంలో జరిగాయి. ఆమె మృతి పట్ల వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకుల నివాళులు



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని రామారావుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సోడె రామకృష్ణ కుమార్తె, సోడె యశోద (20) అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది. మృతదేహాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. అలాగే పాత మారేడుబాక గ్రామానికి చెందిన తెల్లం తిరుపతిరావు (45) అనారోగ్యంతో మృతిచెందడంతో మృతదేహాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎం.డీ.జానిపాషా, తునికి కామేశ్వరరావు, సోడి తిరుపతిరావు, దామెర్ల శ్రీనివాసరావు, జిలకర్ర గంగరాజు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## టిఫిన్ సెంటర్‌ను పెట్టుకున్న నిరుద్యోగ యువతి



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

డిగ్రీ చదువుకుని ఉద్యోగం కోసం ఎదురుచూపులు చూసి ఉద్యోగ నోటిఫికేషన్‌లు లేకపోవడంతో తన కుటుంబాన్ని పోషించుకునేందుకు గ్రామంలో టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించి కుటుంబానికి ఒక గిరిజన యువతి అండగా నిలిచింది. వివరాలలోకి వెళితే దుమ్ముగూడెం మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన వర్షా ఆమని అనే ఆదివాసీ యువతి డిగ్రీ చదివి ఉద్యోగం కోసం ఎదురుచూపులు చూసి నిరాశ చెంది తన స్వగ్రామంలో ఒక టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడుతూ .. నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోయిందని, నిరుద్యోగులకు వారి ప్రాంతాలలో ఆర్థికంగా నిలదొక్కుకుని కుటుంబానికి అండగా ఉండేందుకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహాన్ని ఇవ్వాలని, స్కిల్ డెవెలప్‌మెంట్ తదితర కార్యక్రమాలను నిర్వహించి నిరుద్యోగులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తన కాళ్ల మీద తాను నిలబడి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా టిఫిన్ సెంటర్‌ను పెట్టుకోవడం ఎంతో మంది యువతకు స్ఫూర్తినిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుర్సం రవి, సోయం కోటేశ్వరరావు, గుడ్ల శ్రీను, కుర్సం వెంకటేష్, తెల్లం వెంకటేష్, కుర్సం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

------------------------------------------------------------------------------------

------------------------------------------------------------------------------

## ఉచిత మెగా మెడికల్ క్యాంపు



*సారపాక, ప్రభాతవార్త :*

ఐటిసి రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర, సారపాక వారి ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్‌లో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైరల్ ఫీవర్ మరియు ఫ్లూ జ్వరాలు ఎక్కువగా ఉన్నందున ఈసేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ డాక్టర్స్, రో. డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ నిఖిల్, డాక్టర్ అమృత పాల్గొన్నారు. 304 మంది పేషంట్స్ ఈ సేవను వినియోగించుకున్నారు. వారికి డాక్టర్స్ సూచనల మేరకు మందులు కూడా ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి యూనిట్ హెడ్ సిద్దార్థ మహంతి, రో. శ్యామ్, భాస్కరరావు, కునిసెట్టి రాంబాబు, చెంగల్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రస్తుతం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రో జయంత్ కుమార్ దాస్, సెక్రటరీ కెవిఎస్ గోవిందరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటేరియన్స్ సమంత ప్రఫుల్, శివరాం కృష్ణన్, నాగ మల్లేశ్వరరావు, పాకాల దుర్గా ప్రసాద్, మర్దన్, బి.కిషోర్, ఖాదర్, సాయిరాం, బసప్ప రమేష్, సత్యనారాయణ, వివిఎన్ ప్రసాద్, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఏసుబ్, కేవీ రావు, జలగం చంద్ర శేఖర్, కోకిరాల సురేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బెంచ్ ప్రెస్ పోటీలలో సత్తా చాటిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు



*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

ఈనెల 15న డోర్నకల్‌లో జరిగిన ఆరు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు మూడు బంగారు పథకాలు, రెండు సిల్వర్ పథకాలు, ఒక కాంస్య పథకం సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 69కేజీల ఉమెన్స్ విభాగంలో, మామిడి భూమికకు బంగారు పథకం, 59కేజీల విభాగంలో, ఎస్.భరత్ కుమార్‌కు బంగారు పథకం, 105 కేజీల విభాగంలో మోతుకూరి పవన్‌కు బంగారు పతకం, 73కేజీల విభాగంలో, వి.కావి కుమార్‌కు సిల్వర్ పథకం, 105కేజీల విభాగంలో అంజి రెడ్డికి కాంస్య పథకం, 105 కేజీల మాస్టర్స్ విభాగంలో, శోభన్ నాయక్ గుగులోత్‌కు సిల్వర్ పథకము సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులు సిటీ స్టైల్ జిమ్‌లో ఈ విజయానికి కారణమైనటువంటి జిమ్ కోచ్ జివి రామిరెడ్డినీ శాలువాతో ఘనంగా సన్మానించారు. జిమ్ కోచ్ జివి రామిరెడ్డి మాట్లాడుతూ..ఈనెల 21న హైదరాబాదులోని షేక్ పేటలో జరగబోయే రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఇప్పుడు గెలుపొందిన విద్యార్థులంతా హాజరవ్వాలని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు.

## యువకునిపై అత్యాయత్నం కేసు నమోదు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

కుటుంబ కలహాలతో తన బావను హత్యాయత్నం చేయబోయిన యువకుడిపై సోమవారం బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజ్‌కుమార్ కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం బూర్గంపహాడ్‌కు చెందిన నీరుడు జంపన్న, మల్ల రమేషులు వరుసకు బావ బామ్మర్ధులు, బావ రమేష్ గత కొంతకాలంఆ తన అక్కని బాగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, విసుగు చెంది పగ పెంచుకొని సోమవారం ఉదయం తన వెంట తెచ్చుకున్న గొడ్డలితో బామ్మర్ధి జంపన్న తన యొక్క బావను బూర్గంపహాడ్ సెంటర్‌లో నరకడానికి ప్రయత్నించగా అతను చేయి అడ్డం పెట్టడంతో కుడి చేయికి తీవ్ర గాయం కాగా ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం బాధితులు ఫిర్యాదు మేరకు జంపన్నపై హత్యయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

## కెసిఆర్ చేతుల మీదుగా బిఫాం అందుకున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 16 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ తరపున హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించబడిన ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం ప్రగతిభవన్‌లో బిఆర్ఎస్‌అధినేత, సిఎం కెసిఆర్ చేతుల మీదుగా పార్టీ బిఫాం అందుకున్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ శానంపూడి సైదిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో గెలిచి తనకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో ముఖ్య నాయకులతో సమన్వయసమావేశాలు ఏర్పాటు చేసి గెలుపు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి కార్య క్రమాలను గడప గడపకు తీసుకు వెళ్లి ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందేలా వ్యూహాలు రూపొందించుకో వాలని సూచించారు. గెలుపుకోసం అవకాశాన్ని బట్టి హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రచార సభకు వస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి సిఎం కెసిఆర్ హామీ ఇచ్చారు.

## ప్రజల్లో ఉండేవారికే టికెట్‌లు కేటాయించాలి

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్16, ప్రభాతవార్త*

ప్రజల్లో ఉండి వారి కష్టసుఖాలు తీర్చేవారికే కాంగ్రెస్ పార్టీ టికెట్‌లు కేటాయించాలని మండలంలోని వి.యస్ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల ఎంపికపై అన్నివిధాలుగా గ్రామస్థాయిలో ప్రజా సర్వే ప్రకారమే టికెట్‌లు కేటాయించాలన్నారు. ఢిల్లీస్థాయిలో పరపతి ఉన్నంత మాత్రాన వారికి టికెట్ కేటాయిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల లింగన్న, రవి, సురేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఓపెన్ పరీక్షలు

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్16, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాలో టాస్ ఓపెన్ ఇంటర్మీడియట్, పదోవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని బాలికల పాఠశాలలో 65మందికి గాను 57మంది హాజరయ్యారు. పదోవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 73మందికి గాను 54మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సంబందిత పాఠశాలలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణలో రెండు సెంటర్‌లలో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలే రాష్ట్ర ముఖచిత్రాన్ని మారుస్తాయి

## మీడియా సమావేశంలో డా.కోట రాంబాబు

*బోనకల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 హామీలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని, ఆ హామీలే తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని మారుస్తాయని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటరాంబాబు అన్నారు. సోమవారం బోనకల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ తెలంగాణ ప్రజలను మరోమారు మోసం చేయడానికి మాయమాటలు చెపుతూ మోసపూరిత హామీలు ఇస్తుందన్నారు. వాటిని తెలంగాణ ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన మేనిపెస్టోనే కాపీ చేసి కొంచెం మెరుగు దిద్ది తమ మేనిపోస్టోగా బిఆర్ఎస్ ప్రకటించుకుందన్నారు. బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో దళితబంధు, గృహలక్ష్మి ఇస్తామని దళితులు, నిరుపేదలను మోసం చేసి పార్టీ కండువాలు కప్పారని, ఇపుడు వారికి ఏమి చెపుతారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ వారు ఓట్లు అడగడానికి దళిత వాడలకు వస్తే మోసం చేసిన వారిని ప్రశ్నించాలన్నారు. ఓటు అనే ఆయుధంతో వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఉద్యోగాల ఇస్తామని గద్దెనెక్కిన బిఆర్ఎస్ ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగుల ఉసురు పోసుకుంటుందన్నారు. ధనిక భూస్వాములనే రైతులుగా గుర్తించి రైతు బంధు ఇస్తున్న పార్టీ టిఆర్ఎస్ అన్నారు. భూమి లేని కౌలురైతులను, రైతు కూలీలను గుర్తించి వారిని కూడా ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రైతులను నేరస్తులుగా చూసే బిఆర్ఎస్ వారికి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇస్తామని, మళ్లీ సొంతజాగా ఉన్న వారికి ఇల్లు కట్టించి ఇస్తామని అన్నారు. మళ్లీ ఇపుడు కొత్తగా గృహలక్ష్మి అంటున్నారని అవే చేయలేని వారి కొత్తగా ఏమి చేస్తారని ప్రశ్నించారు. కౌలు తీసుకుని వ్యవసాయం చేస్తున్న వారు, వ్యవసాయ కూలీలు కూడా రైతుల్లాగా భావిస్తూ వారికి పంటసాయం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లలో ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా ఇవ్వని పార్టీ బిఆర్ఎస్ అని, మెగా డిస్సీలు ప్రకటించి వేలాది ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్‌కు ఉందన్నారు. రేపు తెలంగాణలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని, అధికారంలోకి రాగానే ఆరు హామీలు అమలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పథకాల కాపీనే కాంగ్రెస్ గ్యారెంటీలు

*-దేశంలో సంక్షేమ పథకాలను అమలుచేసిన ఘనత తెలంగాణదే-గడపగడపకు పదేళ్ళ పాలనప్రగతిని ప్రచారం చేద్దాం*

*-మధిరతో పాటు జిల్లాలో అన్నిస్థానాలు బిఆర్ఎస్‌వే -మధిరలో కమల్‌రాజ్ గెలుపును కెసిఆర్‌కు కానుక ఇద్దాం*

## బిఆర్ఎస్ శంఖారావ సభలో మంత్రి పువ్వాడ,ఎంపి నామా

*మధిర,అక్టోబర్16ప్రభాతవార్త*





పదేళ్ళకాలంగా రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను కాపీ చేసిన కాంగ్రెస్‌పార్టీ ఆరుగ్యారెంటీలతో తమకే లేని వారంటీతో ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తున్నదని రాష్ట్రరవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మధిరలో బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి లింగాలకమల్‌రాజ్ ఎన్నికల ప్రచారశంఖారావం ర్యాలీలో పాల్గొన్న ఆయన అనంతరం పార్టీకార్యాలయం వద్ద నిర్వహించిన బూత్‌స్థాయి ముఖ్యకార్యకర్తలు,నాయకుల సమావేశంలో మాట్లాడుతూ, 2014కు ముందు పదేళ్ళు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం రైతులకు కన్నీటిని, తెలంగాణను బీడుగా మార్చిందని, సంక్షేమపథకాలు నామమాత్రంగా కొనసాగాయన్నారు. తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రం సస్యశ్యామలమైందని, రైతుపక్షపాతిగా సిఎం కెసిఆర్ అమలుచేసిన రైతుబంధు,బీమా,మిషన్‌భగీరథ,మిషన్‌కాకతీయ ,కళ్యాణలక్ష్మిషాదీముబారక్,వంటి పథకాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంతో పాటు అనేకరాష్ట్రాలు పథకాలను కొనసాగిస్తున్నాయన్నారు. ప్రస్తుత ఎన్నికలకు సంబందించి బిఆర్ఎస్‌పార్టీ మ్యానిఫెస్టో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు మరింతమేలుచేసేదిగా ఉన్నదన్న ఆయన, రాష్ట్రంలో పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు గడపగడపకు ప్రగతినివేదికలతో ప్రచారాన్ని విస్తృతం చేయాలన్నారు. మధిరలో మూడుసార్లు ఓడిపోయినా జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా బాధ్యతలను అప్పగించి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేయాల్సిన పనులను జిల్లా మంత్రిగా తాను, ఎంపినామా అధినేత దృష్టికి తీసువెళ్ళితే ఈప్రాంత అభివృద్ధికి సిఎం కెసిఆర్ ప్రత్యేకదృష్టితో లింగాలకమల్‌రాజ్ ద్వారా పార్టీశ్రేణులు తలెత్తుకునేలా కృషి చేసారని, దీనిని ప్రతి ఒక్కకార్యకర్త గుర్తించి మధిరలో మనపార్టీ అభ్యర్థిగా కమల్‌రాజ్‌ను గెలిపించుకుని ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలని కోరారు. రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ తమ గ్యారెంటీస్కీంలను కాపీకొట్టి మ్యానిఫెస్టోను కెసిఆర్ రూపొందించారని అంటున్నాడని, అసలు వాళ్ళ గ్యారెంటీలన్నీ మాపార్టీ అమలుచేస్తున్న పథకాలను కాపీకొట్టినవేనన్న విషయాన్ని గుర్తించాలని హితవుపలికారు. ఎంపి నామానాగేశ్వరరావు మాట్లాడుతూ కెసిఆర్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన బీమా పేదవర్గాల ప్రజలకు ధీమాను కల్పించిందన్నారు. పదేళ్ళకాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, వీటిని వివరాలతో కరపత్రాలను ముద్రించి పార్టీలకతీతంగా ఇంటింటికి పంచుతూ ప్రచారం చేయాలని కోరారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఢిల్లీలో ఉండే హైకమాండ్ రిమోట్‌తో పాలన సాగుతుందని, ఏడాదికో సిఎం మారతాడని, అసలు ఆపార్టీకి ముఖ్యమంత్రి ఎవరన్నది తెలియదని ఎద్దేవ చేసిన మంత్రి తమ నాయకుడు కెసిఆరేనని, మాహైకమాండ్ వరా ప్రజలేనన్నారు. సంక్షేమపాలన,పథకాలు,ఫలాలు ప్రజలకు అందాలంటే బిఆర్ఎస్‌పార్టీకి మద్దతుగా నిలవాలని,కమల్‌రాజ్‌ను ఈసారి గెలిపించాలని ఆయన కోరారు. మధిర నియోజకవర్గంలో ప్రతిగ్రామంతో తనకు సంబంధం ఉన్నదని, ప్రచారంలో తనను పిలవాలని లింగాలకమల్ రాజ్‌ను ఆయన కోరడం గమనార్హం. ఈప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి,సంక్షేమపథకాల అమలుకు నిత్యం అందుబాటులో ఉంటూ పనిచేసిన తనకు మద్దతుగా నిలిచి గెలిపించాలని, రాబోయే ప్రభుత్వంలో మీప్రజాప్రతినిధిగా ఈప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని అభ్యర్థి కమల్‌రాజ్ కోరారు. ఈశంఖారావర్యాలీ మార్కెట్‌యార్డ్‌నుండి ప్రధానవీధులమీదుగా జిలుగుమాడులో ఉన్న పార్టీ కార్యాలయం వరకు కొనసాగింది. నియోజకవర్గ పరిధిలోని బూత్‌స్థాయి నాయకులు,ప్రజాప్రతినిధులు,పెద్దఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఈకార్యక్రమాల్లో సీడ్స్‌కార్పొరేషన్ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబిఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు,ఎఎంసి ఛైర్మన్ బంధం శ్రీనివాసరావు,మున్సిపల్‌ఛైర్ పర్సన్ మొండి తోకలత,వైస్‌ఛైర్‌పర్సన్ శీలంవిద్యాలతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 800 కేజీల బెల్లం, ఆటో స్వాధీనం

*హుజూర్‌నగర్‌రూరల్ ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని తండాలకు ఆటోలో బెల్లం సరఫరా చేస్తున్న షేక్ మౌలానా, నాగమళ్ల అనిల్‌లను అరెస్ట్ చేసి ఆటోని స్వాధీనంచేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ జి.నాగార్జునరెడ్డి సోమవారం తెలిపారు. నిందితులను విచారించగా నేరేడుచర్ల పట్టణానికి చెందిన కిరాణం షాప్ వ్యాపారి మక్కెన రాంబాబు ద్వారా 800 కేజీల 40 కాటన్ల బెల్లం నియోజకవర్గంలోని తండాలకు సరఫరా చేస్తున్నామని తెలపగా అతన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అలాగే మఠంపల్లిలోని సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ ఎదురుగా బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్న సకుల్ నుండి 20 మద్యం సీసాలు, 4 లీటర్లనాటుసారాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.




## ఆల్ ఇండియా ఎంప్లాయిస్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు దుర్గాదేవి ఎంపిక

*బోనకల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



ఈనెల 16 నుంచి 20 వరకు న్యూఢిల్లీ త్యాగరాజన్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఎంప్లాయిస్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు టి.దుర్గాదేవి ఎంపికయ్యారు. ఆమె ముష్టికుంట్లలోని జిల్లా రిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. ప్రస్తుతం నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆగస్టు 18, 19 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూసి ఆమె జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, మండల వాసులు ఆమెను అభినందించారు.

## లింగారెడ్డి రాకతో 40 సంవత్సరాల అత్మీయత గుర్తుకొస్తుంది: జానారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 15:*

మాజీ ఎడమ కాల్వ వైస్ ఛైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి రావడం వారితో నాకు ఉన్న 40 సంవత్సరాల అత్మీయత గుర్తొస్తుందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం హాలియాలోని మలిగిరెడ్డి లింగారెడ్డి నివాసంలో వారి చేరిక సందర్భంగా మాట్లాడుతూ అత్మీయులంతా ఒకరొకరుగా అభిమానంతో తిరిగి రావడం సంతోషనిస్తుందన్నారు. అనంతరం వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మలిగిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ ఈరోజు నేను మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరానని మరో వేదికగా నాయొక్క అనుచరులు, అభిమానులను పార్టీలోకి తీసుకువస్తానన్నారు. కార్యక్రమంలో సాగర్ పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, రావుల చినబిక్షం, నాయకులు శంకర్‌నాయక్, గౌని రాజారమేష్‌యాదవ్; జూపల్లి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, మందా నరేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, అశోక్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్; పాంపాటి శ్రీనివాస్, మొయినుద్దీన్, నకిరేకంటి సైదులు, వర్కాల శేఖర్‌రెడ్డి, మాధవరం నరేందర్, రామాంజిరెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, తక్కెళ్లపల్లి సైదులు, రిక్కల వెంకట్‌రెడ్డి, పోషం వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాఘవరెడ్డి, అలుగుల రమణారెడ్డి, నెర్మటి వెంకట్‌రెడ్డి, ఉన్నం శ్రీనుబాబు, నామని సుధాకర్, బాలునాయక్, గోవర్ధన్, బూడిద ఏసు,కనకరాజు కొండలు, నాగయ్య, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మూడోసారి ఆశీర్వదించాలి శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

*నల్లగొండ : ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మూడోసారి ప్రజలు ఆశీర్వదించాలని శాసన మండలి ఛైర్మెన్ గుత్తా సఖేందర్‌రెడ్డి కోరారు. సోమవారం నల్గొండ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిన కెసిఆర్ మరో ఐదేళ్లలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. బిపిఎల్ కుటుంబాలకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ దేశంలో ఎక్కడ లేదని గుత్తా గుర్తు చేశారు. రైతు భీమాకు సమానంగా కెసిఆర్ భీమా అందించడం సంతోషకరమన్నారు. రైతులపై కెసిఆర్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనంగా మరోసారి రైతుబంధు మొత్తాన్ని పెంచారన్నారు. వచ్చే ఐదేళ్లలో రైతుబంధు మొత్తాన్ని ఎకరాకు 16 వేలు చేయబోతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన చేయకపోయిన దాన్ని లెక్క చేయకుండా రైతు సంక్షేమమే ధ్యేయంగా పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం ఒక తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అన్నారు. మహిళ సంక్షేమం కోసం మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, పెన్షనర్లకు, కుల వృత్తులకు పెన్షన్ మార్చి నెల నుంచి 3016 సంవత్సరానికి 500 పెంచుతూ ఐదేళ్లలో 5 వేల రూపాయలు, వికలాంగులకు 6 వేల వరకు పెంచడం దేశానికే మార్గదర్శకంగా ఉందన్నారు. అగ్రవర్ణాల్లోని పేద పిల్లలకు కూడా రెసిడెన్షియల్ స్కూళ్లు పెట్టాలనుకోవడం మంచి నిర్ణయం అన్నారు. అసైన్డ్ ల్యాండ్ పట్టాదారులకు సంపూర్ణమైన హక్కులు కల్పించాలని ఆలోచనతో ఉన్నారని చెప్పారు.




# హత్యకేసులో వ్యక్తికి జీవితఖైదు

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*

వ్యక్తికి జీవితఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... ములకలపల్లి మండలం గొల్లగూడెం నివాసి చెల్పూరి రాధిక తన భర్తతో సహా ఏడు సంవత్సరాల క్రితం వరంగల్ జిల్లా ఘనపురం దగ్గర నుంచి ములకలపల్లికి వచ్చి కిరాణాషాపు, పత్తి వ్యాపారం చేస్తున్నామని, తాను 20 సెప్టెంబర్ 2017న నర్సంపేటకు తన తల్లిగారింటికి వెళ్లానని గొల్లగూడెంలోని వారి ఇంటి పక్కన ఉన్న సుబ్బలక్ష్మికి ఫోన్ చేయగా తన భర్త వెంకటేష్ అలియాస్ వరంగల్ సేటు ఫోన్ స్విచ్చాఫ్ వస్తుందని సుబ్బలక్ష్మిని ఫోన్ ద్వారా అడిగింది. తనకు కూడా తెలియదని చెప్పడంతో తర్వాత గంట సేపటికి తన తల్లికి ఫోన్ చేసితన భర్త వెంకటేష్‌ను ఎవరో చంపారని తెలుపగా బంధువులతో అక్కడి నుంచి రాజుపేట కాలనీకి చెందిన జామాయిల్ నర్సరీ పక్కన ఉన్న పాములేరు వాగు వద్దకు వచ్చామని, తన భర్త రక్త గాయాలతో మృతి చెంది మృతదేహం పడి ఉందని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బలంగా కొట్టడం వల్ల రక్త స్రావం అయి మరణించినట్లు అప్పటి ములకలపల్లి ఏఎస్సై ఎం.సాయిబాబాకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు నిమిత్తం అప్పటి సీఐ షుకూర్ గొల్లగూడెంకు చెందిన జంగిలి సాయి, జంగిలి రమేష్‌లు మృతుడి వద్ద నుంచి నగదును కాజేసేందుకు ఈ హత్యకు పాల్పడినట్లు విచారణలో తేలగా కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 20 మంది సాక్షుల విచారించారు. కోర్టు విచారణ సందర్భంలో మొదటి ముద్దాయి జంగిలిసాయి నిపోగా రెండవ ముద్దాయి జంగిలి రమేష్‌పై నేరం రుజువు కావడంతో ఐపీసీ 302 ప్రకారం జీవితఖైదు, రూ.వెయ్యి జరిమానా, 379 (దొంగతనం) రెండు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ.500 జరిమానా, 201 (శవాన్ని కనపడకుండా చేయడం) ప్రకారం మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణ మూర్తి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. కోర్టు లైజన్ ఆఫీసర్ వీరబాబు, కోర్టు డ్యూటీ ఆఫీసర్, హెచ్‌సీ రామారావు, ములకలపల్లి ప్రస్తుత ఎస్సై సాయికిషోర్‌రెడ్డిలు సహకరించారు.

## సోషల్ మీడియాలో వచ్చే వార్తలు అవాస్తవం

*కొత్తగూడెం, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గంలో నేను బీఆర్ఎస్ పార్టీకి వెళ్తున్నానని సోషల్ మీడియాలో కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈ వార్తల్లో ఎలాంటి వాస్తవాలు లేవని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ స్పష్టం చేశారు. నేను ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీకి విధేయుడినని, బీసీ సామాజిక వర్గంలో, నిను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ పార్టీ ఆదేశానుసారం ప్రతీ ఒక్క పార్టీ కారర్యక్రమం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాని, టిక్కెట్ విషయంలో ఏఐసీసీ పీసీసీలో నా పేరు కూడా ఉందని, ఇది కావాలని నా మీద అసత్య ప్రచారాలు చేయడం సమంజసం కాదని చెప్పారు.

## కాక రేపుతున్న సీపీఐ పొత్తు

– కొత్తగూడెం టిక్కెట్ కాంగ్రెస్‌కు ఇవ్వాలంటూ పోట్ల వర్గీయుల నిరసన

*కొత్తగూడెం, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం అసెంబ్లీ బరిలో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరున్నా గెలుపు పక్కా అని అన్ని సర్వేలలో స్పష్టంగా ఉన్నప్పటికీ పొత్తుల పేరిట టిక్కెట్ సీపీఐకి ఇస్తామనడం సరైంది కాదంటూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు పోట్ల నాగేశ్వరరావు వర్గీయులు జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని పోస్టాఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. నిన్నమొన్నటి వరకు తమ పార్టీ అభ్యర్థి నిలచుకుంటే భారీ మెజార్టీ దక్కుతుందని అనుకున్నామని కానీ కొత్తగూడెం కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలకు విలువ ఇవ్వకుండా టికెట్ సీపీఐకు ఇస్తామంటే రేపటి నుంచి బయట ఎలా తిరగాలని ప్రశిస్తున్నారు. తామొకటి తలిస్తే అధిష్టానం మరొకటి తలించి గెలుపు సాధించే స్థానాన్ని కామ్రేడ్‌లతో పొత్తు పేరుతో నియోజకవర్గాన్ని ఇవ్వడాన్ని ఒప్పుకోబోమన్నారు. ఈ నిరసనలో టీపీసీసీ మెంబర్ జేబీ శౌరి, మోత్కూరి ధర్మారావు, అల్లాడి నరసింహారావు, కసనబోయని భద్రం తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో రూ.6 లక్షల నగదు సీజ్

*చుంచుపల్లి, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*



మండలంలోని విద్యానగర్ గ్రామ పంచాయతీ బైపాస్‌రోడ్‌లో ఎస్సై జి.ప్రవీణ్‌కుమార్ తన సిబ్బందితో సోమవారం రాత్రి వాహనాలు తనిఖీ చేచేస్తుండగా ఓ ద్విచక్రవాహనదారుని వద్ద రూ.6 లక్షల నగదు పట్టుబడింది. ఎన్నికల నియమావళి ప్రకారం వాహన దారుని వద్ద ఈ నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేసినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు.

## ఆర్చరీలో జూనియర్, సీనియర్ విభాగాల్లో ఎంపికలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ విభాగాల్లో సీనియర్ (పురుషులు, మహిళలు), జూనియర్ (బాలురు, బాలికలు) కోసం జిల్లా ఎంపిక ట్రయల్ నిర్వహించనున్నట్లు ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పుట్టా శంకరయ్య తెలిపారు. ఈ నెల 18వ తేదీన ఎంపికలు ఉంటాయని, అర్హత కలిగిన అభ్యర్థులు పుట్టిన తేదీ సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో ఇంచార్జి కోచ్ మారప్ప, పి. ప్రసాద్, టి.కల్యాణ్ (9394643139, 9494543139) లను సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*జూలూరుపాడు, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జూలూరుపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో సోమవారం పాల్గొని ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులైన మాదినేని సతీష్, కొలిపాక సురేష్, పెండ్యాల నరేష్, ఏదులాపురం నరసింహారావు, పోలూరి నరేష్, షేక్ కరీముల్లాలు కమిటీగా ఏర్పడి సుమారు 15 రోజుల్లో విద్యార్థుల ఫోన్ నంబర్లు సేకరించి అంగరినీ ఒక తాటిపైకి తెచ్చి సోమవారం ఘనంగా నిర్వహించారు. వారి గురువులను మండల కేంద్రం నుంచి ఓపెన్ టాప్ జీపులో కూర్చోబెట్టుకొని పూలు చల్లుతూ కోలాహలంగా సభా వేదిక వద్దకు తీసుకొచ్చారు. గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి మరణించిన కొందరు ఉపాధ్యాయులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ... చదువు చెపిపన రోజులను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేస్తున్నామని భక్తి శ్రద్ధలతో చదువుకున్న విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయిలో ఉండటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు లక్ష్మీనరసింహా, విశ్వనాథరాజు, సూరి రాంమూర్తి, వీర నారాయణ, నాగేశ్వరరావు, సునీల్, వాణి, మణెమ్మలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

*వేములవాడ, ప్రభాతవార్త.*



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆల యంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తల నీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని, క్యూలైన్‌ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన నోడల్ అధికారి


*చంద్రుగొండ, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*



మండలంలోని పలు పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలను సోమవారం నోడల్ అధికారి, పీఆర్ డీఈ రామన్ పరిశీలించారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, మంచినీటి సౌకర్యం, ర్యాంపులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని ఆయన సూపర్‌వైజర్లను ఆదేశించారు. మండలంలోని 27 పోలింగ్ కేంద్రాల్లో కొన్ని కేంద్రాల్లో సౌకర్యాలు సరిగా లేవని అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆయనతో పాటు ఎస్సై మాచినేని రవి, తహసీల్దార్ సాది యా సుల్తానా, సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, అక్బర్, సంతోష్‌లు ఉన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రోత్సవాలు

*చంద్రుగొండ, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండలంలోని పలు గ్రామాల్లో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. చంద్రుగొండలోని మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని గాయత్రి దేవి అలంకరణ చేశారు. అమనమవారు గాయత్రిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పురోహితులు విప్పర్ల వేణుశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మద్దుకూరులోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవీ నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ పూజారి వెంకటాచార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

## చిట్యాల మండల బిఎస్‌పి పార్టీ అధ్యక్షులుగా జోగు శేఖర్

*చిట్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*

చిట్యాల మండల బిఎస్‌పి పార్టీ అధ్యక్షులుగా తాళ్ళ వెల్లంల గ్రామానికి చెందిన జోగు శేఖర్‌ను నియ మిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులు జోగు శేఖర్ మాట్లాడుతూ మండల నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పిన బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శినికి నియోజక వర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ ఎవరు గెలిచినా అభివృద్ధి శూన్యం

## వలస వాదులకు ఓటు ద్వారా బుద్ధి చెప్పండి

## - మన కొత్తగూడెం - మన కామేష్ ప్రారంభం



**పాల్వంచ రూరల్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం మన కొత్తగూడెం - మన కామేష్ పేరుతో మండలంలోని రేగులగూడెం, మామిడిగూడెం, చంద్రాలగూడెం, మల్లారం గ్రామాల్లో ఇంటి ఇంటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా పూలే, అంబేద్కర్, కాన్షీరాం చిత్రపటాలకు పూలమాల వేసి నివాలులర్పించి ప్రాచారాన్ని ప్రారంభించారు. స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు గడుస్తున్నా నేటికీ నియోజకవర్గంలో కనీస అవసరాలైన ఇళ్ల లేవని ప్రజలు తడికెలతో కట్టుకున్న ప్రహారీలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు ఎమ్మెల్యేగా గెలిచినా ప్రజలకు తాగునీరు, విద్యుత్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈసారి ఎన్నికలు స్థానికులకు, వలస వాదులకు మధ్య జరుగుతున్న పోరుగా వర్ణించారు. ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న అవినీతి పరులను ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వసుంధర, ప్రవీణ్‌కుమార్, బండి రమణి, కేతిని కుమారి, ఎర్రంశెట్టి రాజేశ్వరి, ఏడెల్లి మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురం గ్రామంలో ఎన్నికల సమరభేరి మోగించిన ఎమ్మెల్యే

## రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండి



**పాల్వంచ రూరల్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:** పాల్వంచ మండలంలోని రంగాపురం గ్రామంలో ఎన్నికల సమరభేరిని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మోగించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండి అంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. నా గుర్తు కారు గుర్తు, కారు గుర్తుపై ఓటేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. ముందుగా పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, వనమా రాఘువేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, రైతు సమన్వయ సేమితి కన్వీనర్ కిలారు నాగేశ్వరరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, బరపటి వాసుదేవరావు, మడివి సరస్వతి, బదావత్ శాంతి, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ మహిపతి రామలింగం, కాంపెల్లి కనకేష్, కనగాల నారాయణరావు, మంతపురి రాజుగౌడ్, మల్లెల శ్రీరాంమూర్తి, పూసల విశ్వనాథం, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, డైరెక్టర్ కాల్వ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్‌షప్పర్డ్ పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**ములకలపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** ములకలపల్లి గుడ్‌షప్పర్డ్ కాన్వెంట్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెహరా మణి మాట్లాడుతూ ఆడపిల్లలు అన్నిరంగాల్లో ముందుంటున్నారని, ఆడమగ అనే బేధం లేకుండా అందరూ సమానమే అన్నట్లుగా ముందుకు సాగాలన్నారు. బాలికలు చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చదువుతోనే ఏదైనా సాధ్యమవుతుందని, చదువును నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. ఈ సందర్భంగా తొలుత విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్‌షప్పర్డ్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ నిర్మల, జీవన్ జ్యోతి పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జయంత్, రిటైర్డ్ టీచర్ చెన్నయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల కాళ్లు మొక్కి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం



**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మిర్యాలగూడ అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీకే కేటాయించాలని మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. సిపిఎం, కాంగ్రెస్ పొత్తుల్లో భాగంగా మిర్యాలగూడ అసెంబ్లీ స్థానం సిపిఎంకి కేటాయిస్తున్నట్లు వస్తున్న ఊహాగానాలను ఖండిస్తూ సోమవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏండ్ల తరబడిగా పార్టీని నమ్ముకొని ఉన్నామని, తీరా ఎన్నికల పొత్తులలో సిపిఎంకు సీటు కేటాయిస్తే సహించేది లేదన్నారు. సర్వే రిపోర్ట్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి టికెట్ ఇవ్వకపోతే ఏ త్యాగం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్న తరుణంలో ప్రజలను అయోమయానికి గురిచేసి కాంగ్రెస్ పార్టీ మరో తప్పు చేయవద్దని కోరుకుంటున్నామన్నారు. సిపిఎం పార్టీకి కేటాయిస్తున్నట్లుగా మీడియాలో జరుగుతున్న ప్రచారంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అయోమయానికి గురవుతున్నారన్నారు. గెలిచే స్థానాన్ని సిపిఎంకు కేటాయిస్తే పార్టీ నష్టపోతుందన్నారు. సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ కాంగ్రెస్ టికెట్ అనే నినాదంతో మంగళవారం ఉదయం 6గంటలకు దామరచర్ల మండలం రాళ్లవాగుతండాలోని రాగ్యానాయక్ స్థూపం నుండి మిర్యాలగూడ రాజీవ్ చేరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, ఎంపిటిసి బెజ్జం సాయి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి,కొమ్ము శ్రీనివాస్, నాగలక్ష్మి, అనిత,యాదిగిరిరెడ్డి, రుణాల్‌రెడ్డి,జానీ, మాజీ కౌన్సిలర్ లక్ష్మినారాయణ,నాయకులు అర్జున్, నాగునాయక్, గోదాల జానకిరాంరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు అజారుద్దీన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పాముకాటుతో మహిళ మృతి



**ములకలపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** పాముకాటుకు గిరిజన మహిళ మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కొమరం భీం గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కొమరం భీం గ్రామానికి చెందిన వెఠా దేవి(45) ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము కాటు వేసింది. ఇది గమనించిన కుటుంబసభ్యులు దేవిని మంగపేట ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించి ఇంటికి తీసుకువచ్చారు. ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే దేవి పరిస్థితి విషమించడంతో మృతిచెందిందని కుటుంబసభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో కరెంటు లేకపోవడం వల్ల సర్పాలు రావడంతో మహిళ మృతిచెందిందని, దీనికి ప్రభుత్వం బాధ్యత వహించి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.

# కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి యాదగిరి నియామకం

**నిడమనూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త** నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి యాదగిరిని నియమిస్తూ ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపి రాహుల్‌గాంధీ ఉత్తర్వుల మేరకు కొత్తపల్లి యాదగిరిని నియమిస్తూ జారీ చేసిన నియామక పత్రాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి రామేశ్వరి మట్టారెడ్డి, ఎంపిటిసి రమేష్, రాణి, మేరెడ్డి వివేక్‌బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, కోలా శ్యామ్, పట్టణ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**నిడమనూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త** మండల పరిధిలోని ముప్పారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలంపల్లి కృష్ణ ఆధ్వర్య ంలో సుమారు 100 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ముప్పారం సమితి గ్రామశాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, రెండవ వార్డు మెంబర్ చేగొండి శంకర్, కంచి శ్రీనివాస్, దారం యాదగిరి, కొండలు, మానుపాటి ఏసు, ఆదిమళ్ల వెంకన్న, కుంచం రాంబాబు, ఒర్సు నాగరాజులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యడవెల్లి రంగశాయిరెడ్డి, మేరెడ్డి వెంకట్ రాహుల్, నందికొండ జడ్పీటీసి రామేశ్వరి వల్లభరెడ్డి, అంకతి సత్యం, ఆలంపల్లి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీలో పలువురి చేరిక

**త్రిపురారం,16అక్టోబర్,ప్రభాతవార్త:** మండలంలోని అంజనపల్లి , కంపసాగర్ , కోమటిగూడెం గ్రామాలకు చెందిన పలువురు బిజెపి కార్యకర్తలు సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో సాగర్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన బూర కృష్ణ,బుర్రి శ్రీను,అనుముల శివ తదితతరులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామిలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు.

# కాంగ్రెస్‌తో జెడ్పీటీసీ వెంకటరెడ్డి కటీఫ్

- పార్టీకి రాజీనామా చేసిన కొనకండ్ల
- కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసేందుకు ఇంకా కొందరు ముఖ్య నాయకులు ఉన్నట్లు వెల్లడి
- కష్టాల్లో మండల కాంగ్రెస్

చంద్రుగొండ, అక్టోబర్ 16 - ప్రభాతవార్త: మండల జెడ్పీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన నాయకుడు కొనకండ్ల వెంకటరెడ్డి సోమవారం ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి



రాజీనామా చేసి కాంగ్రెస్‌తో కటీఫ్ చేసినట్లు వెల్లడించారు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీని ఉమ్మడి జిల్లాలోనే కాంగ్రెస్ పార్టీకి మండలం కంచుకోట అనే విధంగా పార్టీని బలోపేతం చేస్తూ ప్రస్తుతం కాంగ్రెస్ జెడ్పీటీసీగా ఎన్నికైన నన్ను కాంగ్రెస్ అధిష్టానం జిల్లా నాయకులు కానీ రాష్ట్ర నాయకులు కానీ నన్ను పట్టించుకోకుండా తనకు తగిన గుర్తింపు ఇవ్వకపోవడంతో పాటు వేరే పార్టీ నుంచి కాంగ్రెస్‌లో వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జీర్ణించుకోలేక పోతున్నాను. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన అన్నారు. నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు కాపాడుకోవాలేకపోతున్నాను అలానే ప్రజానికంలో ఎంపికైన నాయకుడిగా ఆపకీర్తి మూటగట్టుకునే కంటే కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి ప్రజల కోరిక మేరకు మరో రెండు మూడు రోజుల్లో నిర్ణయం చెప్తామని అన్నారు. అదే విధంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయబోతున్నట్లు ఆయన తెలిపారు.



## గొత్తికోయ గ్రామాలలో పర్యటించిన ఐసిఎంఆర్ బృందం

అశ్వాపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని మారుమూల గొత్తికోయ గ్రామాలలో సోమవారం ఐసిఎంఆర్ బృందం(ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్)పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి పలువురి రక్తనమూనాలను సేకరించారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వ్యాధులు సోకకుండా వుండేందుకు దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు సూచించారు. ఛత్తీస్‌ఘడ్ నుండి రాకపోకలు జరగడంవలన మలేరియా వచ్చే అవకాశం వుందని తెలిపారు. ఈ బృందం జిల్లాలోని మలేరియా ప్రభావిత ప్రాంతాలలో నెలరోజులపాటు పర్యటించి రక్త నమూనాలను సేకరించనున్నట్లు తెలిపారు. ప్రస్తుత ం మలేరియాకు అందజేస్తున్న మం దుల పనితీరును పరీక్షించి సరీగా పనిచేయని యెడల వేరే మందులను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు, జి లింగ్యానాయక్, ఎఎన్ఎంలు, ఎఎస్‌హెచ్‌లు, పాడియాభట్, మనీష్‌కుమార్, చంద్రవంశీ, ఢిల్లీ ద్వారక టీం సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగం

-అందుకే కాంగ్రెస్ పార్టీ 6 పథకాలను కాపీ కొట్టిన సీఎం కేసీఆర్

-భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలం ప్రభాతవార్త: ఆదివారం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోపై భద్రాచల శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య తీవ్ర విమర్శలు చేశారు. అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అధినాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీల సమక్షంలో తెలంగాణ ప్రజలకు ఉపయోగకరమైన ఆరు హామీలను విడుదల చేసినప్పుడు సీఎం కేసీఆర్, మంత్రులు, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీవి మోసపూరిత హామీలని, అవి అమలుకు నోచుకోవటం సాధ్యం కాదని మాట్లాడారని, మరి ఆదివారం విడుదల చేసిన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను కాపీ కొట్టడం సిగ్గుచేటని ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. పదేళ్లలో సీఎం హోదాలో కేసీఆర్ ఇచ్చిన హామీలు తెలంగాణలో అమలు చేయటానికి దిక్కులేదని, కొత్త పథకాలతో ఏదో చేస్తానంటూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. పదేళ్ల తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి పదవిలో ఉండి, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ హామీలను కాపీ కొట్టిన సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీకి భయపడ్డారని, ఎన్నికల ముందే ఆయన ఓటమిని ఆయనే ఒప్పుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న 6 హామీలు తెలంగాణ ప్రజల్లో ఒక చైతన్యాన్ని, ఆలోచనని కలిగించాయని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందన్న భయంతోనే హామీలను కాపీ కొట్టగలరని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ నాయకులు తల్లకిందులుగా తపస్సు చేసిన తెలంగాణ ప్రజలు వారిని నమ్మరని, డిసెంబర్ 3వ తారీఖు వెలువడే తెలంగాణ అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో కైవసం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు.

## ఎడవల్లికి టిక్కెట్ ఇవ్వాలని యువకుడి నిరసన





కొత్తగూడెం, అక్టోబర్ 16 - ప్రభాతవార్త: కొత్తగూడెం అసెంబ్లీ టిక్కెట్ ఎడవల్లి కృష్ణకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రామవరంకు చెందిన రాజేష్‌కుమార్ అనే వ్యక్తి కొత్తగూడెం పోస్టాఫీస్ వద్ద ఉన్న సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. పొత్తులో భాగంగా కొత్తగూడెం టిక్కెట్ సీపీఐకి కేటాయించడం సరికాదని, ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకొని పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తున్న ఎడవల్లికృష్ణకు అధిష్టానం తీరని అన్యాయం చేసిందని, ఆయనకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని, కొత్తగూడెం టిక్కెట్ కాంగ్రెస్‌కు ఇస్తేనే గెలుపు ఖాయమవుతుందని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని సదరు వ్యక్తికి నచ్చజెప్పి సెల్‌టవర్ నుంచి కిందకు దించారు.

## యువతను సన్మార్గంలో నడిపించడానికి ఉత్సవాలు దోహదపడతాయి

- నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కూనంనేని

చుంచుపల్లి, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:



యువతను సన్మార్గంలో నడిపించడానికి, సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకోవడం కోసం ఉత్సవాలు దోహదపడతాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గంలోని చుంచుపల్లి మండలంలోని శ్రీ ఇంక్లైన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రులు మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి యువతరం కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నవరాత్రి మంటపాలను సందర్శించి ప్రజలకు నిర్వాహకులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బరిగెల సంపూర్ణ, బ్రాంచి నాయకులు నాగేశ్వరరావు, బరిగెల భూపేష్, గుళ్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులం విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలి




-జోనల్ క్రీడల ముగింపు వేడుకల్లో పాల్వంచ డీఎస్పీ వెంకటేష్

ములకలపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త గురుకులంలో చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు ఇతరత్రా అన్నిరంగాల్లో ముందుండాలని పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ అన్నారు. గత నాలుగు రోజులుగా ములకలపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 14 గురుకులాలకు చెందిన 1200 మంది క్రీడాకారులతో జోనల్ స్థాయి క్రీడలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడల ముగింపు వేడుకల్లో డీఎస్పీ వెంకటేష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులకు గౌరవం ఇవ్వడంతో పాటు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ఉండాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధేహదారుడ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని, క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. అనంతరం ముగింపు వేడుకల్లో విజేతలకు సీఐ వినయ్‌కుమార్‌తో కలిసి బహుమతులు అందజేశారు. ఈ జోనల్ క్రీడల ముగింపు కార్యక్రమంలో ఆర్‌సీవో ప్రత్యూష, డీసీవో వెంకటేశ్వర్లు, క్రీడల అధికారి పరందామరెడ్డి, ఎంఈవో శ్రీరామమూర్తి, ప్రిన్సిపాల్ సునీత, గురుకులం సంస్థల అధికారి నవీన్ నికోలస్, ఆయా గురుకులాల ప్రిన్సిపాల్స్, పీడీ, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెంచ్‌ప్రెస్ పోటీల్లో హెడ్‌కానిస్టేబుల్‌కు బంగారు పతకం

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:





డోర్నకల్ ఐదు జిల్లాల బెంచ్‌ప్రెస్ పోటీల్లో కేటగిరి 104 విభాగంలో 90 కేజీల మాస్టర్స్ విజేతగా కొత్తగూడెం త్రీటౌన్ హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ ఆలీ పాల్గొని బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, త్రీటౌన్ సీఐ ఒడ్డుపల్లి మురళి, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, టూటౌన్ సీఐ రమేష్, లక్ష్మీదేవిపల్లి, టేకులపల్లి సీఐలు, ఇతర పోలీసు అధికారులు హెడ్ కానిస్టేబుల్ ఖాదర్‌ఆలీని ప్రత్యేకంగా అభినందించారు.




# నాకున్న ఏకైక లక్ష్యం నగరాభివృద్ధి మాత్రమే

**-నేను ఇక్కడే ఉన్నా, ఇక్కడే ఉంటా**
**-ఖమ్మం నగరంలో ముఖ్యంగా తాగునీటి సమస్యను పరిష్కరించాం**
**-గతంలో మంత్రులుగా ఉండి ఎం తీసుకొచ్చారు**
**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగరంలోని 54వ డివిజన్ వీడీఓస్ కాలనీలో ఆడిటర్ శివరామ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ముఖ్యంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించామని, సమస్యను పూర్తిగా అధిగమించగలిగినమని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నాకున్న ఏకైక లక్ష్యం నగరాభివృద్ధి మాత్రమే అని, నేను ఇక్కడే ఉన్నా, ఇక్కడే ఉంటా కూడా అని తెలిపారు. కానీ ఇక్కడికి వచ్చే వారికి ఖమ్మం ఒక ఆప్షన్ మాత్రమే అని, వేరే దిక్కుల సీట్లు, అవకాశాలు రాకపోతే ఖమ్మం వైపు చూస్తారని, నేను ఎప్పుడూ అలా చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి మంత్రిగా అవకాశం వచ్చిన కేవలం అనతికాలంలో ఖమ్మంకు మెడికల్ కళాశాలను, ప్రభుత్వ ఆసుపత్రి తెచ్చుకాలోదా అని అన్నారు. గతంలోమీరు మంత్రులుగా ఉండి ఎం తీసుకొచ్చారు ఖమ్మంలో, ఖమ్మంలో ఘనమైన ఎమ్మెల్యేగా పని చేసి ఎం తీసుకొచ్చారు ఖమ్మంకు అని ప్రశ్నించారు. ఖమ్మం ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం వైపు ఉన్నారని, ఇక ముందు కూడా ఇలానే ఉండి, అండగా నిలిచి బీఆర్ఎస్ ప్రభుత్వంకు విజయం అందించి హ్యాట్రిక్ కొట్టే విధంగా పని చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమ్మేళనంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, రైస్ మిల్లర్స్



అసోసియేషన్ బొమ్మ రాజేశ్వర రావు, పోట్ల శ్రీదేవి శ్రీకాంత్, వల్లభనేని రామారావు, బత్తుల మురళి, బోడేపుడి నాగేశ్వరరావు, బండి కిషోర్, నంబూరి మురళి, నున్నా అప్పారావు, కిలారు బాబ్జీ, పోట్ల రాధిక, వంగాల కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## భద్రాచలం గిరిజన గురుకులానికి పతకాల పంట

**-నల్గొండ ఆటల పోటీల్లో మెరిసిన గిరి బిడ్డలు**
**-మెగా, ఓవరాల్, వ్యక్తిగత చాంపియన్షిప్‌లు కైవసం**
**-అభినందించిన ఆర్.సి.ఓ డేవిడ్ రాజ్**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త: నల్గొండ జిల్లా దామరచర్లలో ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లా జోనల్ స్థాయి గిరిజన గురుకుల క్రీడా పోటీలు ఈనెల 13,14,15వ తేదీల్లో జరిగాయి. అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో జరిగిన వివిధ పోటీల్లో భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల బాలికలు పాల్గొని తమ అత్యుత్తమ క్రీడా ప్రతిభ చాటి మెగా, ఓవరాల్, వ్యక్తిగత చాంపియన్షిప్ కైవసం చేసుకోవడం గమనార్హం. అండర్-17 విభాగంలో వాలీబాల్, కబడ్డీ, హ్యాండ్ బాల్, చెస్‌లో విన్నర్స్‌గా నిలిచారు. కోకో, వాలీబాల్‌లో రన్నర్స్‌గా నిలిచారు. హెచ్ఈసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న శ్రీతేజ అథ్లెటిక్స్‌లో 100మీ, 200మీ, 400మీ, లాంగ్ జంప్, హైజంప్, 4,100మీ రిలే, 4,400మీ రిలేలో ప్రథమ స్థానం, షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం కైవసం చేసుకుని ఓవరాల్ ఛాంపియన్షిప్ పొందింది. 3000మీ, ద్వితీయ స్థానం, 1500మీ.లో ద్వితీయ స్థానాన్ని నవదీపిక సాధించింది. 400మీ. పరుగు పందెంలో మహేశ్వరి దితీయ స్థానం, 800మీ.లో ఎం. అలేఖ్య ద్వితీయ స్థానం పొందింది. చదరంగంలో ధనుశ్రీ ప్రథమ స్థానం పొందింది. అండర్-17 విభాగంలో విలువిద్యలో ప్రథమస్థానం, ద్వితీయస్థానం, బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమస్థానం లభించింది. అథ్లెటిక్స్‌లో కె. జాహ్నవి 800మీ. పరుగు పందెంలో ప్రథమస్థానం, అనుష్క 1500మీ. పరుగు పందెంలో తృతీయస్థానం, 3000మీ. తృతీయ స్థానం, హైజంప్‌లో ప్రథమస్థానం సాధించింది. 4,100మీ.లో తృతీయ స్థానం, 4,400మీ.లో ప్రథమస్థానం సాధించారు. ఇందు 200మీ. పరుగు పందెంలో ప్రథమస్థానం, షాట్‌పుట్‌లో ప్రథమస్థానం, డిస్కుత్రోలో ప్రథమస్థానం, 4,100మీ ప్రథమస్థానం, లాంగ్‌జంప్‌లో తృతీయస్థానం, హైజంప్‌లో తృతీయస్థానం సాధించారు. అండర్-17 విభాగంలో అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించింది. అండర్-14 విభాగంలో ఆశ్చర్య ప్రథమస్థానం, ద్వితీయ స్థానం సాధించారు. లావణ్య 200మీ.లో ద్వితీయస్థానం, సుహాసిని 600మీ.లో తృతీయస్థానం, బి. కావ్య లాంగ్‌జంప్‌లో ప్రథమస్థానం, కె. శ్రీజ చదరంగంలో ప్రథమస్థానం, 4,100మీ. రిలేలో తృతీయ స్థానం సాధించారు.

**బాలికలను అభినందించిన ఆర్సిఓ:**

నల్గొండ జిల్లాలో మూడురోజులపాటు జరిగిన గిరిజన గురుకులం బాలికల ఉభయ నల్గొండ ఖమ్మం జిల్లా స్థాయి జోనల్ క్రీడా పోటీల్లో మెగా, ఓవరాల్, వ్యక్తిగత చాంపియన్షిప్‌లు సాధించడమే కాకుండా, అన్ని విభాగాల్లో దాదాపు పై చేయి సాధించిన భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల బాలికలను భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్, ఇంచార్జ్ ఆర్‌సిఓ డేవిడ్ రాజ్ అభినందించారు. సోమవారం ఆయన భద్రాచలం గిరిజన గురుకులం సందర్శించి ఆటల్లో గెలుపొందిన ప్రతి విద్యార్థినిని, ఈ విజయానికి దోహదపడిన పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, పిడి, పీఈటీలను ఆయన ఎంతగానో మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ గిరి బిడ్డల విద్య ప్రగతితో పాటు, వారి శరీర దారుఢ్యానికి దోహదపడే క్రీడలను సైతం ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని, గురుకులాలు నేడు ఎంతో బలోపేతం అయ్యాయని అన్నారు. భద్రాచలం గిరిజన గురుకులం బాలికలు ఓవైపు ఎన్ఐటి, ఐఐటి, ఎంబిబిఎస్ సీట్లు సాధించి విద్యలో రాణించడమే కాకుండా, క్రీడల్లో సైతం మెరిసి భళా అనిపించారని ఆయన ఎంతగానో అభినందించారు. గిరి బిడ్డలు భవిష్యత్తులో ఉన్నత రంగాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, కళాశాల, పాఠశాల అధ్యాపకులు, టీచర్స్, పీఈటి, పీడి, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఒక ఆడబిడ్డ చనిపోతే తన వ్యక్తిత్వంపై నిందలు వేసి రాజకీయం చేస్తారా

**-ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: ఆదివారం కేటీఆర్ లైవ్ డిబేట్‌లో గ్రూప్ 2 పరీక్ష వాయిదా వల్ల ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక మృతిపై చేసిన దారుణమైన వ్యాఖ్యలను ఎన్ఎస్‌యుఐ భద్రాచల నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఒక్క పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేక హైకోర్టుతో మొట్టికాయలు వేపించుకున్న మీరు, తెలంగాణ నిరుద్యోగ ఆడబిడ్డ పరీక్షల రద్దుతో ఆత్మహత్య చేసుకుంటే ఆమెపై దుష్ప్రచారం చేయటానికి మీకు సిగ్గుండాలని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి పదేళ్లపాటు మంత్రిగా చేసిన కేటీఆర్ ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక అసలు ఏ పరీక్షకు కూడా అప్లై చేయలేదనడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక మృతిని వక్రీకరించి చూపాలని మాట్లాడిన మాటలకు కేటీఆర్ ప్రవళిక కుటుంబానికి తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. ప్రవళిక గ్రూప్2కు అప్లై చేసుకోలేదనడం సరైంది కాదని, ఆమె హాల్ టికెట్ రోల్ నెంబర్‌తో సహా తల్లిదండ్రులు చూపిస్తుంటే లైవ్ డిబేట్‌లో ఆమె చావుకి వేరే కారణాలు ఉన్నా యని వక్రీకరించి మాట్లాడతావా అని, ఆత్మ హత్య కు పాల్పడిన అభాగ్యురాలి వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి కేటీఆర్‌పై క్రిమినల్ కేసులు బుక్ చేయాలని డిమాండ్ చేశారు.

## మైనార్టీలు కాంగ్రెస్‌కు అండగా నిలవాలి



**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో సోమవారం జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ అధ్యక్షతన మైనార్టీ సెల్ జిల్లా, మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ఆవేశంగా కృషి చేసి గెలిపించాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ.. జిల్లా, మండల మైనార్టీ నాయకులు మైనార్టీ మండల కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి పాటుపడాలని, అన్ని బూత్‌లలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ప్రతి ఒక్కరు సైనికుని వలె పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఫీ, మజీద్ పాషా, ఫయాజ్ హుస్సేన్, అన్వర్ హుస్సేన్, నాగుల్ మీరా, జాకీర్ హుస్సేన్, షాజహాన్, సయ్యద్ మెహరాజ్, షేక్ పాషా, అబ్దుల్ జబ్బార్, సయ్యద్ జానిపాషా, షేక్ బాజి, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గెలిచే స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కచ్చితంగా బరిలో నిలుపుతాం.. వదులుకోము

కొత్తగూడెం, అక్టోబర్ 16 - ప్రభాతవార్త: గెలిచే స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఖచ్చితంగా బరిలో నిలుపుతామని, వదులుకో మని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమ వారం రేవంత్‌రెడ్డిని పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, పీఎస్ఆర్ అభిమానులు మర్యాద పూర్వకంగా కలిశారు. గత కొన్ని రోజులుగా వివిధ మ్యాధ్యమాలలో కొత్తగూడెం ఎమ్మెల్యే సీటుపై ప్రసారం అవుతున్న వార్తల్లో



నిజం లేదని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పష్టం చేసిందని, ఈ విషయంపై స్పష్టత రాలేదని, కాబట్టి ఎవరు కూడా దయచేసి ఆవేదన చెందవద్దని అన్నారు. కొత్తగూడెం సీటు కాంగ్రెస్ పార్టీకి కేటాయించ బడుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, ఆకునూరి కనకరాజు, నాగేంద్ర త్రివేది, బోదను కనకరాజు, మైనార్టీ జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ, ఎండీ ఖలీల్, కుంచం వెంకటేష్, పొంగులేటి శ్రీనివాస్ అభిమానులు పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం వదులుకోవద్దు

## తొలిసారి ఓటరుగా నమోదుకు ఇదే తరుణం

కరకగూడెం,ప్రభాతవార్త:

ఎన్నికల సమర శంఖం వినిపించగానే రాజకీయ వాతవరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఓటింగ్ జరిగే నవంబర్ 30 వరకు ఒకటే సందడి ప్రతి ఐదేళ్లకు వచ్చే ఎన్నికల్లో నచ్చిన నేతలను ఎన్నుకునే తరుణం మరోసారి ఓటర్ల చేతికి వచ్చింది. నాయకుల తలరాత రాసే అవకాశం ప్రస్తుతం ఓటర్లకు దక్కింది. తమ విలువైన ఓటుతో ఎలాంటి నేత కావాలో ఎన్నుకునే హక్కు ప్రజాస్వామ్యం కల్పిస్తోంది. ఈ తరుణంలో ప్రతి ఒక్కరు భాద్యతగా ఓటరు పేరు నమోదు చేయించుకోవడంతో పాటు ఓటు వేయడం చాలా అవసరమని ప్రజా స్వామ్య వాదులు చేబుతున్నారు. పినపాక నియోజక వర్గంలో లక్షా తోంబైవేలకు పైనే ఓటర్లు ఉన్నా 50శాతానికి దాటడంలేదని నిపుణులు అందోళన చెందుతన్నారు. కొందరి వద్ద ఓటరు కార్డు ఉన్నా తీరా ఓటు వేసేందుకు వెళ్లే సమయానికి ఓటు హక్కు ఉండటం లేదు. ఓటింగ్‌కు ముందు ఒక్కసారి కూడా ఓటు ఉందా లేదా అని




పరిశీలించక పోవడమే కారణం ఓటింగ్‌కు చాలా సమయం ఉన్నందున అలాంటి తప్పులు పునరావృత్తం కాకుండా ఇప్పుడే జాగ్రత్త పడాలి..

**యువతా మేలుకో**

తొలిసారిగా ఓటరుగా నమోదు చేసుకునే యువత కీలకంగా మారనున్నారు 18 ఏళ్లుదాటిన యువతీ యువకులంతా తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఓటు హక్కు నమోదులో నిర్లక్ష్యం వహిస్తూ తీరా ఓటు వేసే సమయానికి అయ్యో తమకు ఓటు లేదేఅని బాధ పడుతున్నారు. ప్రజాస్వామ్యంలో వజ్రాయుదమనే సంగంతి గుర్తుంచకోవాలి, మీ గల్లి, లేదా కాలనీలో ఏ సమస్య పరిష్కారం కావాలన్న ఓటు వినియోగమే కీలకం. ఓట్లకోసం వచ్చే నేతలను ఆ హక్కుతో నిలదీసే అవకాశం అందరికీ రాజ్యంగం కల్పించింది. ఇప్పటికే ఓటరుగా నమోదైన వరంతా జాబితాలో పేరు లేక పోతే ఈ నెల 31 వరకు నమోదు చేసుకోవాలి.

**ఓటు నమోదు ఇలా**

రాష్ట్ర ఎన్నికల సంఘానికి చెందిన వెబ్ సైట్.. కేంద్ర ఎన్నికల సంఘానికి చెందిన వెబ్‌సైట్.. లేదా ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌లో పేర్లను సరి చేసుకోవచ్చు సందేహాలుంటే 1950 నెంబర్‌కు ఫోన్ చేసి సూచనలు తీసుకోవచ్చు. ఈ సైట్‌లోనే నమోదు చేసుకోవచ్చు. సాధారణంగా ఓటు నమోదు మార్పిడి ఇతరత్ర సేవలకు ఫారం 6, 6ఏ 7, 8 దరఖాస్తులు వినియోగించుకోవచ్చు. వయస్సు 18 ఏళ్లు నిండినవారు ఓటరుగా నమోదుకు ఫారం 6 నింపాలి, వేరే నియోజక వర్గంలోకి మార్చుకునేందుకు ఇదే దరఖాస్తు ఉపయోగపడుతుంది. కేంద్ర, రాష్ట ఎన్నికల సంఘం వెబ్‌సైట్లు ఓటరు హెల్ప్‌లైన్ అనే మోబైల్ యాప్ ద్వారా దరఖాస్తును సమర్పించ వచ్చు, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చు..

## లాభాల వాటా వెంటనే చెల్లించాలి

-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16 :

సింగరేణి కార్మికులకు ఎలక్షన్ కోడ్ పేరుతో నిలిపివేసిన లాభాల వాటా వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద అధికారులకు లాభాల వాటా వెంటనే చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ యాజమాన్యం ఈ నెల 16న లాభాల వాటా చెల్లిస్తామని ఇప్పటికే ప్రకటించారని అన్నారు. అయినప్పటికీ ఎలక్షన్ కోడ్ పేరుతో ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు 13 కోడ్‌లు లాభాల వాటా చెల్లింపునకు అడ్డంకి కాదన్నారు. కోల్ ఇండియా ఈ నెల 21న పీఎల్ఆర్ బోనస్ చెల్లిస్తుందని ఇందులో ఎలక్షన్ ఉన్న మధ్యప్రదేశ్, చత్తీష్‌ఘడ్ రాష్ట్రాల్లో కూడా బోనస్ చెల్లిస్తున్నారని అన్నారు. అక్కడ



వర్తించని కోడ్ ఇక్కడ ఎలా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేకల ఈశ్వర్, జి.పుల్లారావు, ఆవుల నాగరాజు, నంబూరి శ్రీను, సురేందర్, శ్రీనివాసరావు, రవి, సాయి ప్రకాష్, యోహాన్, సందీప్‌రెడ్డి, జానకిప్రసాద్, సుధాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాల ఊసే ఎత్తని పాలకులు



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16 :

ఏజెన్సీ చట్టాలు, హామీలు ఊసే ఎత్తని పాలకులు ఓటు బ్యాంకు రాజకీయాలు చేసేందుకు వలస గిరిజనేతరులకు కూడా భూమి హక్కు పత్రాలు ఇస్తామని ప్రకటించడం సరైన పద్ధతి కాదని జిల్లా ఆదివాసీ జేఏసీ ఛైర్మన్ వీసీ దొర అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం సమ్మక్క సారక్క ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసీలను పాతాళంలోకి తొక్కేయాలని పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. రాజకీయాలకు ఇచ్చిన ప్రాధాన్యత ఆదివాసీల అభివృద్ధికి ఇవ్వడం లేదన్నారు. ఆదివాసీలు అంటే కొందరూ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు చులకనగా చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వాగబోయిన శ్రీనివాస్, గొగ్గెల రామకృష్ణ, పడిగె నారాయణ, ఇమ్మడి నాగేశ్వరరావు, రమణబాబు, అశోక్, రమేష్, నాగరాజు, పవన్ పాల్గొన్నారు.

## పొదెం వీరయ్యను కలిసిన సామా

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16 :

భద్రాచలం ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యను ఆదివారం రాత్రి మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి కలిశారు. భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పొదెం వీరయ్యకు బీ ఫాం వచ్చిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కే రాము, మానుకొండ రఘు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త హామీలతో మోసం: బీఎస్పీ



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16 :

పది సంవత్సరాల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కొత్త హామీలతో మళ్లీ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీఎస్పీ జిల్లా ఇంచార్జి నల్లగట్ల రఘు అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా సన్న బియ్యం పంపిణీ చేస్తామని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. దళితులు, గిరిజనులు, బీసీలను అన్ని రకాలుగా కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో దొరల గడీల పాలన అంతం అవుతుందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జి బూర్గుల కర్ణాకర్, పెరిమాళ్ల మోహన్, ఇసంపల్లి శివ, పీకా మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




## గడప గడపకు పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే పాయం



కరకగూడెం,ప్రభాతవార్త:

మండలంలోని రేగళ్ల, కలవలనాగారం గ్రామాలలో కరకగూడెం కాంగ్రెస్‌పార్టీ మండల అద్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆద్వర్యంలో పినపాక మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు 28వ రోజు గడప గడపకు కాంగ్రెస్‌పార్టీ పాదయాత్రలో భాగంగా హైద్రాబాద్, వరంగల్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్స్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ కర్డుల గురించి ప్రజలకు వివరిస్తూ గడప, గడపకు కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నితిన్, సయ్యద్ ఉమర్, యర్రాసురేష్, కునుసోత్ సాగర్ జలగం కృష్ణ, గొగ్గల రవి, భూక్య రామదాస్. కరకపల్లి నాగేశ్వరరావు, కొమరం సమ్మయ్య, చందా నాగేశ్వరరావు, తధితరులు పాల్గొన్నారు..

## జగ్గారంలో ఆయుర్వేద వైద్యశిబిరం



అశ్వాపురం,అక్టోబర్16,ప్రభాతవార్త.

మండలపరిధిలోని జగ్గారం అంగన్‌వాడీ కేంద్రం-1లో సోమవారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ గుమ్మడి అరుణ రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా రోగులకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆయుర్వేద ఔషధాల విశిష్టత, జీవనశైలి గురించి వైద్యాధికారి తెలియజేశారు. గ్రామాలలో నిర్వహించే వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ పారా మెడికల్ స్టాఫ్ జి రాధిక, ఆశా కార్యకర్తలు సావిత్రి, జ్యోతి, పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16 :



మణుగూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం రామానుజవరం గ్రామంలో పాయం యువసేన పాదయాత్ర నిర్వహించి ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాల కార్డును అందజేసి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుండగాని నాగేశ్వరరావు, కంటెం సురేష్, తాటి భిక్షం, తమ్మిశెట్టి సాంబ, కట్టా నర్సింహా, బాడిశ నాగేశ్వరావు, కటుకూరి శ్రీనివాసరావు, శంకర్, సాంబ, రవి, నాగేంద్రబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అపోహలు నమ్మకండి- అనేక అవమానాలు ఎదుర్కొన్నా

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు**

నల్లగొండ : ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీకి దూరమైన పిల్లి రామరాజు యాదవ్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి సింహం గుర్తుపై నల్లగొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయబోతున్నట్లు పిల్లి రామరాజు యాదవ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017లో బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాటి నుంచి పార్టీ ఏ పిలుపునిచ్చిన అందుకోని నాకు కర్తవ్యాన్ని నిర్వర్తించానని అన్నారు. 20 ఏళ్ల కాంగ్రెస్ కంచుకోటైన నల్లగొండ నియోజకవర్గంలో బద్దలుకొట్టి టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేశామని గుర్తు చేశారు. భూపాల్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత కష్టకాలంలో తనకు అండగా ఉన్న వారందరిని మర్చిపోయి అధికార దాహంతో నాలాంటి ఎంతో మందిని దూరం చేసుకున్నాడని అన్నారు. ఎన్నో కష్టాలు, ఎన్నో ఇబ్బందులు సృష్టించిన ఎదురైన కూడా భరించి పార్టీ కోసం నిలబడాలనుకున్నామన్నారు. కానీ ఆత్మగౌరవం మీదనే దెబ్బకొట్టి, అవమానాలు, ఇబ్బందులు సృష్టించారన్నారు. ఎమ్మెల్యే, ఆయన అనుచరుల వేధింపులు భరించలేక వారి నుండి దూరమై ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి సంవత్సర కాలంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు దగ్గరయ్యానని అన్నారు. ప్రజలు నా సేవను, మంచితనాన్ని చూసి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని నిర్ణయించారన్నారు. ప్రజా ఆశీస్సులతో నేడు నేను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి సింహం గుర్తుపై పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. స్వాతంత్రోద్యమ నాయకులు సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు కంకణబద్ధుడై ముందుకు సాగుతానన్నారు. జన సైనికుడై మీ ముందుకు వస్తున్నా అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ అగ్రవర్ణ పేదల సహకారంతో ముందుకు సాగుతానన్నారు. పథకం ప్రకారం ప్రతి గడపకు చేరుకుంటానన్నారు. డబ్బు మధంతో కోమటిరెడ్డి, భూపాల్‌రెడ్డి రాజకీయాలు ఏలాగైనా శాసించవచ్చని కలలుగంటున్నారు. ఆ కలలు కలగానే మిగిలిపోతాయన్నారు. వాళ్లకు వందల కోట్లు ఉండవచ్చు కానీ నాకు ప్రజా ఆశీస్సులు ఉన్నవి, ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. వారి ఆశీస్సులతో నల్లగొండ నియోజకవర్గంలో మార్పు తథ్యమన్న సంగతి గుర్తెరగాలని అన్నారు. ప్రజా సేవకే అంకితం అవ్వడానికి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని ప్రకటించారు.

## కెసిఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

**- కేంద్ర ఐటి సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 16 ప్రభాతవార్త

తెలంగాణలో కెసిఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడే సమయం వచ్చిందని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు వారిని ఓడించి తగిన బుద్ధిచెపుతారని బిజెపి కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని జివిపి ఫంక్షన్‌హాల్‌లో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గస్థాయి బూత్, శక్తి కేంద్ర ఇంఛార్జ్‌ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో తొమ్మిదేళ్లలో బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి అన్ని రంగాల్లో కుంటుపడిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సమగ్ర అభివృద్ధి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్‌లో గాంధీ ఫ్యామిలి తరహా మాదరిగా తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలన నడుస్తుందన్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడంలో కెసిఆర్ కుటుంబం ముందుందన్నారు. కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టో అబద్ధాలతో, మోసపూరితంగా ఉందన్నారు. తొమ్మిదేళ్లలో బిఆర్ఎస్ ఇచ్చిన హామీలే సరిగా నెరవేర్చని కెసిఆర్ మరో సారి దొంగ హామీలతో అధికారంలోకి రావడానికి ప్రజలను మభ్యపెట్ట డానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మద్దతు ఇచ్చిన పార్టీ బిజెపి అని ఈ ఎన్నికల్లో ప్రజలు బిజెపి పార్టీని బలపరిచి రాష్ట్ర అభివృద్ధి కోసం కమలం పూవు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రా ష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వ రరావు, బొబ్బా భాగ్యరెడ్డి, . పోరెడ్డి కిశోర్‌రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు బాల వెంకటేశ్వర్లు, పోరెడ్డి శ్రీలతారెడ్డి, మధుకర్, అక్కిరాజు యశ్వంత్, వత్తిపాటి విజయ్, వేముల శేఖర్‌రెడ్డి, ఇంటిరవి పాల్గొన్నా న్నరు.

## కాంగ్రెస్‌లో చేరిన చైర్‌పర్సన్ అర్చన

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 16 ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవితోపాటు 21, 22, 24 వార్డుల కౌన్సిలర్లు గాయత్రి భాస్కర్, అమరబోయిన సతీష్, గుంజ భవానిలు సోమవారం కాంగ్రెస్ పార్టీ 3వ వార్డు కౌ న్సిలర్ కోతి సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ ఎంపి, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితోపాటు బిఆర్ఎస్ నాయకులు గెల్లి రవి, ఎడ్ల విజయ్, వీర్లపాటి భాస్కర్ పార్టీలో చేరారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మా ట్లాడుతూ పార్టీలో చేరిన చైర్మన్, కౌన్సిలర్లకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ వల్ల జరుగుతున్న అవినీతిని ఎదిరించి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని అభినందించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో

## ఎండిన వృక్షం... పొంచి ఉన్న ప్రమాదం





కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం తాళ్ళగూడెం ప్రధాన రహదారిలో తిరుపతమ్మ తల్లి ఆలయం ఎదుట ఓ వృక్షం పూర్తిగా ఎండిపోయి ప్రమాదభరితంగా ఉంది. భారీగా గాలి వీస్తే చెట్టు ఏ క్షణంలోనైనా కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. ప్రధాన రహదారిపై ఉన్న ఈ వృక్షాన్ని ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని భక్తులు, ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణీకులు, వాహనదారులు సోమవారం కోరారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

కొండమల్లేపల్లి 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎన్నికల నిబంధనలలో భాగంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులోని మంజుల అనే మహిళ మరియు చెన్నారం గేటు వద్ద రమావత్ భాస్కర్ అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా స్థానిక పోలీసులు తనిఖీలు చేసి సుమారు రూ.12000 విలువ గల మద్యాన్ని సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ వీరబాబు తెలిపారు. ఈ తనిఖీలలో ఏఎస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ జగన్ నాయక్, హోంగార్డు శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కొండమల్లేపల్లి 16 ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో బెల్టు షాపు నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడంతో పాటు రూ.2 లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతుందని కొండమల్లేపల్లి సిఐ రాఘవేందర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో బెల్టు షాపు నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బెల్టు షాపు నిర్వాహకులు ఎన్నికల కోడ్ మేరకు నడుచుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీసు సిబ్బంది వెంకటేశ్వర్లు, జగన్ నాయక్, ప్రవీణ్‌కుమార్, వెంకటకృష్ణ, బాలాజీ, శేఖర్, వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కాళ్లు మొక్కి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం

-మిర్యాలగూడ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీకి కేటాయించాలని..లేదంటే ఏ త్యాగానికైనా సిద్ధం

-నేడు వేలాదిమందితో రాగ్యానాయక్ స్థూపం నుండి రాజీవ్ విగ్రహం వరకు పాదయాత్ర

-మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మిర్యాలగూడ అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీకే కేటాయించాలని మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. సిపిఎం, కాంగ్రెస్ పొత్తుల్లో భాగంగా మిర్యాలగూడ అసెంబ్లీ స్థానం సిపిఎంకి కేటాయిస్తున్నట్లు వస్తున్న ఊహాగానాలను ఖండిస్తూ సోమవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏండ్ల తరబడిగా పార్టీని నమ్ముకొని ఉన్నామని, తీరా ఎన్నికల పొత్తులలో సిపిఎంకు సీటు కేటాయిస్తే సహించేది లేదన్నారు. సర్వే రిపోర్ట్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి టికెట్ ఇవ్వకపోతే ఏ త్యాగం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్న తరుణంలో ప్రజలను అయోమయానికి గురిచేసి కాంగ్రెస్ పార్టీ మరో తప్పు చేయవద్దని కోరుకుంటున్నామన్నారు. సిపిఎం పార్టీకి కేటాయిస్తున్నట్లుగా మీడియాలో జరుగుతున్న ప్రచారంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అయోమయానికి గురవుతున్నారన్నారు. గెలిచే స్థానాన్ని సిపిఎంకు కేటాయిస్తే పార్టీ నష్టపోతుందన్నారు. సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ కాంగ్రెస్ టికెట్ అనే నినాదంతో మంగళవారం ఉదయం 6గంటలకు దామరచర్ల మండలం రాళ్లవాగుతండాలోని రాగ్యానాయక్ స్థూపం నుండి మిర్యాలగూడ రాజీవ్ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, ఎంపిటిసి బెజ్జం సాయి, కౌన్సిలర్లు దేశిడి





## బాల్య వివాహాల నియంత్రణపై ప్రతిజ్ఞ



కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జోగ్గూడెంలో జిల్లా ఎయిడ్ స్వచ్ఛంద సేవ సంస్థ వారి సహకారంతో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నియంత్రణపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ సోషల్ మోబలైజర్ జర్పుల రవీందర్, అంగన్వాడీ టీచర్లు ఆదిలక్ష్మీ, జర్పుల చిన్ని, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్ జర్పుల పద్మ, జే.గౌరి, జె.రాజేష్, జీ.సరోజ, కాంతి, బాలికలు, బాలురు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీకి చెందిన 30మంది నాయకులు బైండోవర్

కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 30మంది నాయకులను బైండోవర్ చేసి తహశీల్దార్ ఎదుట హాజరు పరిచినట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సోమవారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 19మంది, బీజేపీ పార్టీకి చెందిన 11మంది మొత్తం 30మంది నాయకులను అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందస్తుగా వారిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు.

## కామేపల్లిలో కొనసాగుతున్న వాహన తనిఖీలు



కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో పోలీసులు సోమవారం వాహన తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం తో అక్రమంగా నగదు, మద్యం రవాణా జరగకుండా కారేపల్లి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి సారథ్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కామేపల్లి క్రాస్ రోడ్డు, కారేపల్లి క్రాస్‌రోడ్డులలో ప్రత్యేక చెకపోస్ట్ ఏర్పాటు చేసి 24గంటల పాటు వాహన తనిఖీలను నిర్వహిస్తున్నారు.

## మద్యం సీసాలు పట్టివేత

కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో మహిళా కిరాణం షాపులో రూ.2వేలు విలువైన 12మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని ఆమె పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సోమవారం తెలిపారు.

## దేవాలయంలో ఎమ్మెల్యే దంపతులు పూజలు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం అవంతీపురం గుట్టపై కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీసరస్వతి దేవాలయంలో సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, సతీమణి జయ, కుమారులు చైతన్య, సిద్ధార్థలు సందర్శించి స్వామి అమ్మవారలకు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ టి.శరత్‌బాబు ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి విజయం సాధించాలని పండితులు కోరారు.

## హస్తం గుర్తుకి ఓటెయ్యండి



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చి హస్తం గుర్తుకే ఓటేసి గెలిపించాలని టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి కోరారు. సోమవారం మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామంలో అభయహస్తం 6 కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బూత్ స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీ ఇచ్చిన వాటిని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, కొప్పుల శ్రీను, సత్యం రామకృష్ణ, ఉప్పల రాజశేఖర్, బాలాజీ, అర్జున్, ముక్కేశ్వరరావు, సురేష్, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కుంజా మృతి తీరని లోటు



**కామేపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** భద్రాచలం మాజీ శాసన సభ్యురాలు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి అకాల మృతి తీరని లోటు అని ఇల్లందు నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బరిలో ఉన్న భట్టు నాగేశ్వరరావు అన్నారు.సోమవారం సత్యవతి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళ్లు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ....ఆమె మరణం భారతీయ జనతా పార్టీకి తీరని లోటని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు జాతీయ కోశాధికారి వెంకన్న, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక గిరిజన బిడ్డకు బీజేపీ టికెట్ కేటాయించాలి



**కామేపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని మాజీ మంత్రి, ఏఐబిఎస్‌ఎస్ జాతీయ అధ్యక్షుడు అమర్‌సింగ్ తిలావత్, బీజేపీ పార్టీ నాయకులు, ఇల్లందు నియోజకవర్గ బరిలో ఉన్న అభ్యర్థి, కవి, కళాకారుడు, ఉద్యమ నేత భట్టు నాగేశ్వరరావుతో సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అమర్‌సింగ్ తిలావత్ మాట్లాడుతూ... ఇల్లందు సెగ్మెంట్ అసెంబ్లీ స్థానాన్ని ఉద్యమ నాయకుడు పార్టీ సీనియర్ నేత గరిడేపల్లి గ్రామానికి చెందిన స్థానికులు బట్టు నాగేశ్వరరావుకు టికెట్ కేటాయించాలని కోరారు. అవసరం అనుకుంటే మరొకసారి ఇల్లందులో సర్వే చేపట్టి టికెట్ కేటాయించాలని కోరారు. బీజేపీ పార్టీ ఇల్లందు సెగ్మెంట్ బరిలో ఉన్న అభ్యర్థి బట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ... బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ పార్టీదే అధికారమని భవిష్యత్తు బీజేపీ పార్టీదే అన్నారు. టీఆర్ఎస్ గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మోసగించేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. గిరిజనగిరిజనేతర సంఘాల మద్దతు సంపూర్ణంగా ఉందని, మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, బూత్ కమిటీ సభ్యులందరి ప్రోత్సాహం అదేవిధంగా మేరకు పనిచేసి బీజేపీ పార్టీని బలోపేతం చేసి ఇల్లందులో బీజేపీ పార్టీ జెండా ఎగురవేయడమే తన లక్ష్యమని ఇల్లందు ప్రజల ఆశీర్వాదం కావాలని నాగేశ్వరరావు కోరారు.

## ఎంఆర్‌పిఎస్ పాదయాత్రను జయప్రదం చేయండి



**దమ్మపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** మంద కృష్ణ మాదిగ అలంపూర్‌లో ప్రారంభించిన మాదిగల విశ్వరూప పాదయాత్రకు సంఘీభావంగా నియోజకవర్గ స్థాయిలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల ఆధ్వర్యంలో చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. సోమవారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాలను కలుపుకుంటూ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. బీజెపి ప్రభుత్వం శీతాకాల సమావేశంలో ఎబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు కాంతారావు, మునలయ్య, రావూరి వీరయ్య, రాయల పుల్లారావు, సొరకాయల సీతారాములు, లక్ష్మి, రామారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు భక్తులకు శ్రీ శ్రీ కాశి అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. 48వ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో సామూహిక కుంకుమ పూజలను, సహస్ర నామార్చనలను నిర్వహించారు. వీటితో పాటు రోజువారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా స్థానిక రామాలయం వద్ద, ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద, డ్రైవర్ కాలనీలో, జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం, శిరిడిసాయి బాబ ఆలయంలో నారంవారిగూడెం విజయభవాని అమ్మవారి ఆలయం, గుర్రాలచెరువు సమీపంలో గల కనకదుర్గమ్మ ఆలయం వద్ద శరన్నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. సాయంత్రం ఆయా మండపాల వద్ద బతుకమ్మలతో మహిళలు, యువతులు పెద్దఎత్తున బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు అద్దంపట్టేలా వేడుకలను జరిపారు.

## ఆధారాలు లేని నగదు స్వాధీనం



**అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** స్థానిక ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు చెక్‌పోస్టు వద్ద సోమవారం ఓ వ్యక్తి వద్ద పోలీస్‌లు నగదు స్వాధీనం చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో పోలీస్‌లు వాహన తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో ఎపిలోని తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలానికి చెందిన ఓ వ్యక్తి కారులో నగదు తరలిస్తుండగా అట్టి నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపించక పోవడంతో పోలీస్‌లు నగదు స్వాధీనం చేసుకున్నారు. నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

# అశ్వారావుపేట వార్త

## మాలాధారణ దీక్షా భక్తులకు అన్నసంతర్పణ



**దమ్మపేటరూరల్,అక్టోబర్ 16 (ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం లో నిత్య అన్నదాన కార్యక్రమములు జరుగుచున్నవి. మొదటిసారిగా భవానీ మాలాధారణ చేసిన ఈర్ల కుమారస్వామి తన మొక్కుబడులు తీర్చుకోవడం కోసం దాదాపుగా 150 మంది అయ్యప్ప స్వామి భక్తులకు, భవానీ మాల దీక్ష బూనిన భక్తులకు సోమవారం స్థానిక అయ్యప్ప ఆలయంలో అన్నసంతర్పణ గావించారు.వ్యవసాయ సాగు చేసుకుంటూ జీవిస్తున్న కుమార స్వామి అత్యంతభక్తితో భవానీ దీక్ష చేపట్టారు. అయ్యప్ప ఆలయకమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రరావు చేస్తున్న సేవకు తోడుగా తానుకూడా అమ్మవారి చేయాలని సంకల్పించి దీక్షా దారులకు బిక్ష సమర్పించారు. ఇలా ప్రతి రోజు ఆలయకమిటీ వారిచే గానీ లేదా ఇతరత్రా దాతల సహకారంతో 41 రోజుల పాటు మండల దీక్ష చేపట్టిన స్వాములకు నిత్యం బిక్ష ప్రసాదిస్తున్నారు. అదేవిధంగా ఈ నెల 14 వతేదీ నుండి 24 వతేదీ వరకు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవములు కూడా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ పరిసర ప్రాంతాలలో ఎక్కడా లేని విధంగా 18 మెట్లతో అయ్యప్ప ఆలయం నిర్మించడం వలన భక్తులకు సౌకర్యవంతంగా ఈ దేవాలయం ఉంది. ఇక్కడ మండల పరిసర ప్రాంతాల ప్రజలు అయ్యప్ప దీక్ష, భవానీ దీక్ష ధరిస్తుంటారు. గత 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి మాలాధారణ అంటే తెలియజేసిన గురుస్వామి శ్రీ శ్రీరాముల నర్సింహాచారి స్వామి పూజా విధానం లో అయ్యప్ప స్వాములు ఎందరో శబరిమల కు పయనమైన పరిస్థితి ఉంది. అలాగే భవనీ దీక్ష చేపట్టిన వారికి మిడతా లక్ష్మీనారాయణ గురుభవానీ, రాంబాబు ల ఆధ్వర్యంలో నిరుపేదలు సైతం భక్తి మార్గంలో పయనిస్తున్నారు.పట్వారిగూడెం పరిసరాలలో శ్రీరాముల జానకీరామ్, కేశెట్టి సర్వేశ్వరరావు మరికొంతమందికి భక్తి మార్గాలను అలవాటు చేసి మాలాధారణ దీక్షలు చేపడుతున్నారు. అన్నసంతర్పణ కార్యక్రమంలో కొండపల్లి మురళి, హోండా షోరూమ్ మోహన్, నర్సరీ మురళి,చెన్నకేశవరావు, నర్సరీ భూషణం తదిరతులు ఉన్నారు.

## ప్రజలను మోసగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం



**దమ్మపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** ఎన్నికల కోడ్‌లో ఉచిత పథకాలు ప్రవేశపెట్టి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మరోసారి మోసగించేందుకు ప్రయత్నిస్తుందని టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి పేర్కొన్నారు. సోమవారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పేదలకు డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇస్తామని కోట్ల రూపాయలతో నిర్మాణాలు చేసి అసంపూర్తిగా నిరుపయోగంగా ఉంచిందన్నారు. 60వేల ఎకరాలు పోడు భూమి ఉంటే కేవలం 10వేల ఎకరాలకు పోడు హక్కుపత్రాలు ఇచ్చి మమ అనిపించుకుందని, మిషన్ భగీరథతో గ్రామాల్లో నీటి సరఫరా సరిగా రావడం లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల కోడ్‌లో చెప్పిన మేనిఫెస్టో 10 సంవత్సరాల నుండి ఎందుకు అమల్లోకి తీసుకురాలేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, చిట్టిబాబు, తుమ్మ రాంబాబు, కూకలకుంట్ల నాగబాబు, షుకూర్, జానీ, శ్రీను, రాజశేఖర్, చెన్నారావు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

## 6పథకాలపై అవగాహన కల్పిస్తున్న బాలాజీ నాయక్

**కారేపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6అద్భుతమైన పథకాలు పార్టీ గెలుపులో ప్రధాన భూమిక పోషించనున్నాయని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ నీ భూస్థాపితం చేయడం ఖాయమని వైరా నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు బానోత్ బాలాజీ నాయక్ ఆదివారం పేర్కొన్నారు. రాత్రి సింగరేణి మండల పరిధిలోని మాదారం, గోవింద్‌తండా గ్రామాలలో గడప గడపకు విస్తృత పర్యటన చేపట్టి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.... తుక్కుగూడ విజయభేరి సభ, వరంగల్ రైతు డిక్లరేషన్ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, చేవెళ్ళ వేదికలో ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ చైర్ పర్సన్ సోనియాగాంధీ, ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ నాయకురాలు ప్రియాంక గాంధీ , టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ప్రకటించిన 6పథకాలపై ప్రజలు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజల కోసం ప్రత్యేకంగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ నెరవేరాలంటే ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కి మండల కో ఆర్డినేటర్ షేక్ అప్సర్, యువజన మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్, సునావత్ సాయికిరణ్, షేక్ పాషా, బానోత్ వినోద్‌నాయక్, ఇస్లావత్ శేషు, బానోత్ నరేష్, బానోత్ రమేష్, బర్మావత్ బాబురావు, ఆంగోత్ మూలాల్, బర్మావత్ కృష్ణ, బానోత్ మల్లికార్జున్, వాంకుడోత్ వీరన్న, బాదావత్ బద్రు, బర్మావత్ గోవింద్, బాదావత్ జైరాం తదితరులు పాల్గొన్నారు.




## సాయి ప్రవీణ్‌కు ఎస్ఆర్ఎఫ్ అవార్డు




**కారేపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
సింగరేని మండలం కారేపల్లి గ్రామానికి చెందిన ఎర్ర సాయిప్రవీణ్, ఎస్ఆర్ఎఫ్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డుకు ఎంపిక కాగా సోమవారం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 20వ వార్షికోత్సవ వేడుకలు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సమాజ శ్రేయస్సు కొరకు నిరంతరం శ్రమిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కొరకు కృషి చేస్తూ సామాజిక దృక్పదం కలిగిన యర్రా సాయి ప్రవీణ్‌ని ఎస్ఆర్ఎప్ వారు సర్వేపల్లి రాదాకృష్ణన్ అవార్డుకి ఎంపిక చేసి అవార్డుని ఖమ్మం పట్టణం దానవాయిగూడెం లో గల శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో అతితుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్, తెలంగాణ ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ నీట్ వరంగల్ ప్రొపెసర్ ఎన్‌వీ ఉమామహేష్, వరంగల్ ఎస్‌విఎస్ విద్యా సంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమలరావు, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సీవోఈ సమన్వయ కర్త కొమ్మినేని కిషోర్, ట్రస్మా రాష్ట్ర కోశాధికారి ఎన్‌వి రమణారావు, ట్రస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాంబచందర్‌రావు, ట్రస్మా భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్, ఎస్ఆర్ఎప్ జిల్లా కో ఆర్డినేటర్ దాసరి రమేష్, రాష్ట్రంలో పలు విద్యా సంస్థల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

## శాంతి కోసం ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలి



**వైరా రూరల్, అక్టోబర్16,ప్రభాతవార్త:**
ఇజ్రాయిల్ పాలస్తీనా మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని వివరించాలని, శాంతి స్థాపనకు ఐక్యరాజ్యసమితి క్రియాశీలక పాత్ర పోషించాలని, సామాజిక కార్యకర్త పిట్టల రవి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు కోరారు. సోమవారం వైరా సిపిఎం కార్యాలయంలో వైరా స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధం పూర్వాపరాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి, రాంబాబు మాట్లాడుతూ హమాస్ సంస్థ ఇజ్రాయిల్‌లో సాధారణ పౌరులపై దాడి చేయడం సరికాదని అన్నారు. ఆ దాడి ఆసరాగా తీసుకొని పాలస్తీనా స్వతంత్ర దేశంగా బ్రతికే హక్కును ఇజ్రాయిల్ కాళరాస్తుందని అన్నారు. భారతదేశం జాతీయ ఉద్యమం గాంధీతో సహా పాలస్తీనా స్వతంత్రకు మద్దతు ప్రకటించింది కాని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమెరికా ఒత్తిడి మేరకు ఇజ్రాయిల్ గాజా ప్రజలకు ఆహారం అందుబాటులో లేకుండా చేయడం ద్వారా లక్షల మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అంతర్జాతీయ సమాజం స్పందించాల్సిన అవసరం ఏర్పడింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొంతు సమత, మందడపు రామారావు, పారుపల్లి కృష్ణారావు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి ప్రసాద్, షేక్ జమాల్, చిత్తారు మురళి, పాసంగులపాటి చపతిరావు, శీలం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొలువుతీరిన గాయత్రి అమ్మవారు



**వైరా రూరల్, అక్టోబర్16,ప్రభాతవార్త:**
శ్రీకోదండ రామాలయంలో ఆలయ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సోమవారం గాయత్రి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. పూజారులు రంగుపట్ల ప్రసాద్‌శర్మ, బ్రహ్మశ్రీ తాటికొండల ఆదిత్య అనంతరామ శర్మ ఆధ్వర్యంలో గాయత్రి అమ్మవారి అలంకరణలో భాగంగా అమ్మవారికి గోత్రనామార్చన విఘ్నేశ్వర పూజ పుణ్యాహవచనం, అఖండ దీప స్థాపన మంటపారాధన, కుంకుమార్చన జప హోమం విధులు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని మిట్టపల్లి నాగేశ్వరరావు, అరుణ దంపతులు ప్రసాదాలను సాకేత్‌కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పద్మావతి దంపతులు అందజేస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం బతుకమ్మ ఆటలపాటలు నిర్వహించి మహిళలకు బహుమతులు అందజేస్తున్నారు. రామాలయంలో రెండో రోజు పూజా కార్యక్రమాల్లో శరన్నవరాత్రి కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు, మంజుల దంపతులు పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో లగడపాటి కృష్ణమోహన్, మాదినేని కిషోర్, మిట్టపల్లి కిరణ్, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ గౌతమ్



**వైరా రూరల్, అక్టోబర్16,ప్రభాతవార్త:**
వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో సోమవారం ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌ల గౌడాన్‌లను జిల్లా కలెక్టర్ గౌతమ్, జిల్లా పోలీస్ కమీషనర్ విష్ణు వారియర్ అదనపు కలెక్టర్, రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్, అడిషనల్ సిపితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ గౌతమ్ స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనలు వివరించారు. మార్కెట్‌యార్డ్‌లోని పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలింగ్ మెటీరియ్ పంపిణీ స్థలాలను ప్రణాళికాబద్దంగా ఏర్పాటు చేయాలని కోరారు. మార్కెట్‌యార్డ్ పరిసర ప్రాంతాలను పోలింగ్ సిబ్బందికి అధికారులకు అసౌకర్యం లేకఉండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. అనంతరం తల్లాడ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలను పరిశీఇంచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్, పోలీస్ కమీషనర్ విష్ణువారియర్, స్థానిక మండల అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణ చర్యలేవి

**కొణిజర్ల,అక్టోబర్16,ప్రభాతవార్త:**



మండల పరిధిలో తనికెళ్ల, కొణిజర్ల, పల్లిపాడు గ్రామాల మీదుగా వైరా నుండి ఖమ్మం వెళ్ళు హైవే రహదారి ఉండి నితనయం వేల వాహనాలు రాకపోకలు కొనసాగించడం జరుగుతుంది. ఈ తరుణంలో తనికెళ్ల, కొణిజర్ల, పల్లిపాడు గ్రామాల నుండి ఇతర గ్రామాలకు కూడా నితనయం ప్రయాణీకులు ప్రయాణం కొనసాగిసూనత ఉన్నారు. ఈ తరుణంలో హైవే రోడ్డు నుండి ఆయా గ్రామాలకు అదే కూడలి గుండా ప్రయాణీకులు రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రోడ్డు దాటాల్సిన పరిస్థితి రావడం, రోడ్డు దాటాలంటే హైవే రోడ్డుపై నుండి వాహనాలు మితిమీరిన వేగంతో వెళుతూ ప్రయాణీకులకు వణుకు పుట్టిస్తున్నాయి. గతంలో ఇవే గ్రామాల కూడలి ప్రాంతంలో వాహనదారులు రోడ్డు దాటే క్రమంలో అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోవడం, కొందరికి కాళ్ళు చేతులు విరిగి హాస్పిటల్ బారిన పడిన సంఘటనలు అనేకం లేకపోలేదు. అధికారులు మాత్రం ఎప్పుడైతే ప్రమాదం జరిగిందో ఆ వెను వెంటనే ప్రమాదాల నివారణకు తాత్కాలిక చర్యలు చేపట్టి చేతులు దులుపుకోవడంతో అవి కొద్దిరోజులకే పరిమితం కావడం, ఆ తర్వాత పరిస్థితి యదాస్థితికి రావడంతో ఆయా రహదారి కూడళ్ళు ప్రమాదాల నీలయాల్లా మారడంతో ప్రయాణీకులు పరిస్థితిని సంబంధిత అధికారులు సత్వరమే పరిశీలించి తగిన విధంగా వాహనాల వేగ నియంత్రణకు శాశ్వత ప్రాతిపదికన తగిన చర్యలు చేపట్టి రాబోయే రోజుల్లో వెంనుకటివలె ప్రమాదాలు జరగకుండా ప్రజలకు సౌకర్యాలు కలినపంచాలని పలువురు

## సింగరేణి డైరెక్టర్‌ను పరామర్శించిన జీవన్‌లాల్



**కారేపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) ఎన్ బలరాం ఐఆర్ఎస్ తండ్రి కున్యనాయక్ మృతి చెందగా ఇన్‌కమ్ ట్యాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్ సోమవారం నివాసానికి వెళ్ళి వారిని వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో తెలంగాణ రాష్ట్ర గురుకులాల అదనపు కార్యదర్శి హన్మంతునాయక్, లైవ్ వేదిక ఇన్‌చార్జ్ కుమార్ జాదవ్, రైల్వే ఆపీసర్ శషినాయక్, కోదాడ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్, సైదానాయక్, కారేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు అజ్మీరా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రిదేవి అలంకరణతో దుర్గాదేవి

**మేళ్ళచెరువు అక్టోబర్ 16 ప్రభాతవార్త**
స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో అమ్మవారు గాయ త్రిదేవి అలంకరణతో పూజలందుకున్నారు. లలిత సహస్రనామ అర్చనలు, సామూహిక కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, హోమములు, అన్న ప్రసాదవితరణ, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా ముద్ద పప్పు బతుకమ్మను భక్తి శ్రద్ధలతో పేర్చి అన్ని గ్రామాల్లో ఉత్సాహభరితంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. బతుకమ్మ తల్లికి ముద్దపప్పు, పాలు, బెల్లంతో చేసిన వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. స్థానిక చెరువుల్లో శాస్రోక్తంగా నిమజ్జన కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచారు ్యలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కల్లూరు చెక్‌పోస్టును తనిఖీ చేసిన కలెక్టర్, సిపి

కల్లూరు, అక్టోబర్ 16, (ప్రభాతవార్త) ఎన్నికల కోడ్‌లో భాగంగా కల్లూరు మండలంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్, కమీషనర్ ఆఫ్ పోలీస్ విష్ణు వారియర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టు వద్ద గట్టి నిఘా ఉంచాలని, ఎటువంటి పరిస్థితుల్లో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బు, మద్యం సరఫరా జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అశ్రద్ధ వహిస్తే తగు చర్యలుంటాయని సిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి బి. రామానుజం, సత్తుపల్లి రూరల్ సిఐ




హనూక్, కల్లూరు ఎస్సై రఘు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులు తనిఖీ చేసిన కలెక్టర్, సీపీ

### రూ.1 లక్షా 80 వేల నగదు సీజ్



సత్తుపల్లి, అక్టోబర్ 16, (ప్రభాతవార్త) : రాష్ట్రంలో వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ రాష్ట్రంలో కొనసాగుతున్న దృష్ట్యా పోలీసులు అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిఘా ముమ్మరం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని ఆంధ్రా సరిహద్దు ప్రాంతాలలో అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్టులలో అక్రమంగా మద్యం, నగదు, తరలించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి ఆధారాలు లేనటువంటి నగదు మరియు అక్రమంగా తరలిస్తున్నటువంటి మద్యాన్ని కూడా సీజ్ చేయాలని పోలీసులు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. సత్తుపల్లి డివిజన్‌లోని కల్లూరు, పెనబల్లి పరిధిలోని ముత్తగూడెం, వేంసూరు సరిహద్దుల్లో వెంకటాపురం, సత్తుపల్లి సరిహద్దులో మేడిశెట్టి వారి పాలెం ప్రాంతాలలో అంతర్‌రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఇట్టి చెక్ పోస్టులను ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్, ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ సోమవారం తనిఖీలు చేశారు. రాష్ట్ర సరిహద్దులో ఉన్నటువంటి ఈ చెక్ పోస్టులలో పోలీస్ సిబ్బంది నిఘా ముమ్మరం చేసి అక్రమంగా తరలిస్తున్న డబ్బు, నగదును పట్టుకొని సీజ్ చేయాలని సిబ్బందికి లెక్టర్, మరియు సీపీ సూచనలు చేశారు. వారి వెంట అడిషనల్ ఎస్పీ ప్రసాద్, ,కల్లూరు ఏసిపి బొజ్జా రామానుజం, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఆర్అండ్‌బి ఇఇ హేమలత, సత్తుపల్లి టౌన్ మరియు రూరల్ సీఐ జె.మోహన్‌బాబు, సిహెచ్. హనోక్, తహసీల్దార్ యోగేశ్వరరావు, ఆర్ఐలు నరేష్, జానిమియా తదితరులున్నారు.

## మందా కృష్ణ మాదిగను కలిసిన కొండూరు



సత్తుపల్లి, అక్టోబర్ 16, (ప్రభాతవార్త) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, మంద కృష్ణ మాదిగను సోమవారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేత కొండూరు సుధాకర్, ఆయన సతీమణి న్యాయవాది రత్నకుమారిలు సోమవారం కలిశారు. విశ్వరూప మహాపాదయాత్రలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి మండలం, గుడిసేపల్లి గ్రామం వద్ద మందాకృష్ణ మాదిగ పాదయాత్రకు సుధాకర్ ఆయన సతీమణి, రత్నకుమారిలు కలిసి సంఘీభావం తెలిపారు. మందా కృష్ణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మందా కృష్ణ మాదిగ చేపట్టిన విశ్వరూప మహా పాదయాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సరిహద్దు చెక్‌పోస్టులను తనిఖీ చేసిన కలెక్టర్, సిపి



పెనుబల్లి, అక్టోబర్ 16, (ప్రభాతవార్త) ఎన్నికల కోడ్‌లో భాగంగా పెనుబల్లి మండలంలో ఆంధ్రా సరిహద్దులో గల ముత్తగూడెం వద్ద ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టును సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్, కమీషనర్ ఆఫ్ పోలీస్ విష్ణు వారియర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టు వద్ద గట్టి నిఘా ఉంచాలని, ఎటువంటి పరిస్థితుల్లో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బు, మద్యం సరఫరా జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అశ్రద్ధ వహిస్తే తగు చర్యలుంటాయని సిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి బి. రామానుజం, సత్తుపల్లి రూరల్ సిఐ హనూక్, వియం. బంజర్ ఎస్సై సూరజ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపి నామ



పెనుబల్లి, అక్టోబర్ 16, (ప్రభాతవార్త) బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. కొత్త కారాయిగూడెంలో మేడా మోహన్‌రావు తండ్రి మేడా కృష్ణ, ఎం. రామకృష్ణ మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, చీకటి రాంబాబు, లగడపాటి శ్రీను, నామా సేవా సమితి చీకటి రాంబాబు, సర్పంచ్‌లు దొడ్డపనేని శ్రీదేవి, ఆళ్ళ అప్పారావు, తావూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌తో సబంధం లేకుండా 32 శాతం లాభాల వాటా ఇవ్వాలి

సత్తుపల్లి, అక్టోబర్ 16, (ప్రభాతవార్త) : సింగరేణిలో కార్మికులకు రావాల్సిన 32 శాతం లాభాల వాట ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకుండా ఇవ్వాలని సోమవారం సింగరేణి జనరల్ మేనేజర్‌కు కార్మికులు మెమోరాండం ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సింగరేణి మైన్స్ పైన కార్మికులకు రావాల్సిన 32 శాతం లాభాల వాటా కోడ్‌తో సంబంధం లేకుండా ఇవ్వాలని జేవీఆర్ ఓసి మేనేజర్‌కు సోమవారం కార్మికులు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, కోశాధికారి దమ్మాలపాటి నర్సింహారావు, అసిస్టెంట్ ఫిట్ సె క్రటరీ బరిగల శేఖర్, బ్రాంచ్ కౌన్సిల్ మెంబర్ జహంగీర్, అశోక్, శ్రీకృష్ణ, ప్రసాద్‌రావు, దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ లలితాదేవి అలంకరణలో అమ్మవారు దర్శనం



కల్లూరు, అక్టోబర్ 16, (ప్రభాతవార్త) విజయదశమిను పురస్కరించుకుని మండల పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ కనకదుర్గ అమ్మవారు శ్రీ లలితాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చారగుండ్ల నగేష్, చిత్తలూరు నరేష్, మిట్టపల్లి ప్రసాద్, వేముల ధనుంజయ్, చల్లా శ్రీనివాసరావు, చల్లా నరసింహారావు దంపతులు పీఠలపై కూర్చుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి



కల్లూరు, అక్టోబర్ 16, (ప్రభాతవార్త) ప్రతి గ్రామపంచాయితీ పరిధిలో కౌలు రైతులను గుర్తించాలని కౌలు రైతు సంఘం అధ్యక్షులు సాయిని రామారావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తెలంగాణ కౌలు రైతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కల్లూరులో ఏర్పాటు చేసిన కౌలు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు కౌలు రైతుగా ఉన్నటువంటి వారికి కౌలు రైతు కార్డు ఇవ్వాలని, కౌలు రైతులకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 100 రోజుల కూలి ఇవ్వాలని, యంత్రలక్ష్మి పథకం ద్వారా వ్యవసాయానికి సబ్సిడీలో ట్రాక్టర్లు ఇవ్వాలని, శుద్ధి చేసిన నాణ్యమైన విత్తనాలను సబ్సిడీలో అందించాలని, ఎరువుల కట్టలు సబ్సిడీలో ఎకరానికి సరిపడా అందించాలని, రైతులకు బ్యాంక్‌ల ద్వారా ఎకరానికి మిర్చికి రూ. 40 వేలు, ప్రత్తి, చెరుకు, వరి, మొక్కజొన్న పంటలకు రూ. 25 వేలు చొప్పున ఇవ్వాలని, బ్యాంకుల ద్వారా కౌలు రైతులకు పావలా వడ్డీకే ఋణాలు ఇవ్వాలని, పంటలకు మార్కెట్ సదుపాయంతో పాటు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రమాదవశాత్తు ఏదైనా విపత్తు సంభవించినప్పుడు వారికి రైతుభీమా వర్తింపజేయాలని కోరారు. అలాగే లోకవరం రైతులకు పాస్‌బుక్‌లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుర్రి వెంకటరామయ్య, నున్నా నరసయ్య, పెద్దపోయిన శ్రీనివాసరావు, బద్రు, జక్కు వీరబాబు, లక్ష్మణరావు, పురం శీలం రైతులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ ఆలయంలో గీతా పారాయణం



తల్లాడ, అక్టోబర్ 16, (ప్రభాతవార్త) తల్లాడలోని కోట మైసమ్మ ఆలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహిళలు గీతా పారాయణం చేశారు. ఈ సందర్భంగా జవ్వాజి నీలిమ, గుర్రం మాలిని, గుంటుపల్లి పద్మ, దారా భారతి, బొజ్జా రాజకుమారి ఆధ్వర్యంలో గీతా పారాయణం చేసి పూజలు నిర్వహించారు.

# ఉపేందరరెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలి:బ్రహ్మయ్య



*నేలకొండపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:*
పాలేరు అసెంబ్లీ స్ధానంకు బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి నందు పట్టణ బిఆర్ఎస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను బిఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. మ్యానిఫెస్టోలోని ప్రతి అంశంను ప్రజలకు వివరించి చెప్పాలని ఆయన అన్నారు. నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్దికి రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.10కోట్లు మంజూర్ చేసిన విషయాన్ని కూడా ప్రజలకు చెప్పాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, స్దానిక పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, అనగాని నర్సింహారావు, కొండ కనకప్రసాదు, ఎస్కే.హుస్సేన్, కందరబోయిన భానుప్రసాదు, కైలాసపు వెంకటేశ్వర్లు, పగిడికత్తుల రాంబాబు, మాదాసు ఆదాం, దాసరి ఉదయ్, లింగం యలమంద, గురవయ్య, బట్టపోతుల ప్రకాష్, ప్రసాదు, రాజు, శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, పైనంపల్లి గ్రామం నందు బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ సమావేశం ఆగ్రామ పిఏసిఎస్ అధ్యక్షుడు, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎన్నికలలో

పాలేరు అసెంబ్లీ స్ధానం నుంచి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్ధి కందాళ ఉపేందరరెడ్డి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురికి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య గులాబి కండువాలను కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు మారగాని పద్మారావు, కురుకుంట్ల వీరారెడ్డి, కుక్కల సామేలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దుల్లో బందోబస్తు కఠిన తరం చేయాలి: కలెక్టర్

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ మద్యం అక్రమ నగదు భారీ సంఖ్యలో వస్తువులను తరలిస్తే వాటికి బిల్లులతో పాటు వాహన పర్మిట్లు డ్రైవర్ లైసెన్స్‌తో పాటు మిగతా వాటిని పరిశీలించాలని, ఏలాంటి అనుమానం వచ్చినా వెంటనే సంబంధిత వాహనాన్ని సీజ్ చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్



విపి గౌతమ్ అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రానికి జిల్లా సరిహద్దు ప్రాంతమైన సుబ్లేడు క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం రాత్రి చెక్‌పోస్టును ఆయన పరిశీలించారు. ఇతర జిల్లాల నుండి ఏలాంటి అనుమతులు లేకుండా వస్తూ రవాణా జరిగితే వాటిని పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన వివరించారు. ఆయన వెంట తహాశీల్దార్ పిల్లి రామ్‌ప్రసాద్,ఎంపీడీవో చందు, శ్రీనివాసరావు, కూసుమంచి సీఐ జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### యువత చూపు బీఆర్ఎస్ పార్టీ వైపే: డీపీసీసీ చైర్మన్

*ఆలేరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై రాష్ట్రంలో యువత బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తుందని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజున యాదగిరిగుట్ట గొంగిడి నివాసంలో ఆలేరు మున్సిపాలిటీ 4వ వార్డు నుండి 50 మంది యువత సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అత్యదిక మెజారిటీతో గెలుపొంది హ్యాట్రిక్ విజయం గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేస్, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, ఎండీ ఫయాజ్, కుత్తటి అంజన్‌కుమార్, బింగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### బీర్ల ఐలయ్యకు సన్మానం

*ఆలేరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*
ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ అబ్యర్థిని ఇటీవల ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్యను ప్రకటించడంతో ఈ విషయం తెలుకొని ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం రోజున యాదగిరిగుట్ట బీర్ల ఐలయ్య నివాసంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుళ్ల సిద్దులు, వట్టిపల్లి సిద్దిమలయ్య, మాజీ సర్పంచ్ కుల్ల నర్సింహులు, వట్టిపల్లి సిద్దిరాజు, పల్లె శ్రీనివాస్, పర్శి నరేష్, గజరాజు, ప్రకాస్, నీలం కార్తిక్, వినయ్, ఉత పవన్, రాజేస్ తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం

*ఆలేరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*
ఆలేరు నియోజకవర్గంలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యమని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజున ఆలేరు మున్సిపల్ పరిధిలోని 9 వార్డు మధు కుటుంబానికి జీవనోపాది కొరకు ఉచితంగా కుట్టు మిషన్ పంపినీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్య వైద్యం ఉపాది లక్ష్యం కోసమే సేవ చేయడం కోసం ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, మండల అద్యక్షులు కలకుంట్ల లోకేస్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

*ఆలేరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*
అసెంబ్లీ ఎన్నికలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్, ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి వీరారెడ్డి అన్నారు. సోమవారం ఆలేరులోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, బీఎల్ఓ, సూపర్‌వైజర్లు, పంచాయితీ కార్యదర్శులు, సెక్టోరియల్ అదికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ బూత్ స్థాయిలో అధికారులు ప్రతి ఒక్కరి ఓటును ఓటరు లిస్టులో క్షుణంగా పరిశీలించాలని సూచించారు. వికలాంగులు, 80 సంవత్సరాలు దాటిన ఓటర్ల జాబితాను తయారు చేయాలని వివరించారు. పంచాయితీ కార్యదర్శులు తమతమ పోలింగ్ బూత్‌లో ఓటర్లకు కనీస సౌకర్యాలు చూడాలన్నారు.




## ప్రవళ్లిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యే




*ముదిగొండ,అక్టోబర్ 16, ప్రభాతవార్త :*
స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుదాకర్ మాట్లాడుతూ... మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని, విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. గ్రూపు–2 పరీక్ష వాయిదా పడిందని మనస్దాపానికి గురై హైదరాబాద్ అశోక్‌నగర్‌లో ప్రైవేట్ హాస్టల్‌లో ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్య రాష్ట్రంలో గత సంవత్సరం కాలంలో ఇది 8వ నిరుద్యోగుల ఆత్మహత్య సరైన ప్రణాళిక లేకుండా రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ వ్యవహరిస్తుంది. పరీక్ష నిర్వహణలో లోపభూయిష్టంగా ఉంది. దానికి తోడు పారదర్శకంగా నిర్వహించకపోవడం లాంటివి జరుగుతుంటే మళ్ళీ సమయాన్ని పొడిగించడం అంటే ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కోచింగ్ సెంటర్లకు రూ. లక్షలు చెల్లించి హాస్టల్స్‌లో రూ. వేలు ఖర్చు చేస్తూ నిరుద్యోగులు చదువుకుంటున్నారు. వారి ఇబ్బందులు ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అధికారం కోసం ఇస్తున్న ప్రాధాన్యత కనీసం విద్యార్థి, నిరుద్యోగులకు భరోసా కల్పించడం లేదు. పోన్నాల ఇంటికెళ్ళిన కేటీఆర్, విద్యార్థి మరణిస్తే కనీసం వారి కుటుంబానికి భరోసా ఇచ్చే సమయం లేదా అని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుంది. మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. నిరుద్యోగుల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని నిరుద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ నిలుస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునుగంటి సాయి, కొమ్ము మహేష్, బోడ వంకట్, సీహెచ్ నవీన్, బంక శ్రీచరణ్, భాను సవన్, గణేష్, స్వాతి, రజిని, శ్రావణి, మల్లేశ్వరి, ఈశ్వరి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి సమానులు శ్రీనన్న: చావా



*తిరుమలాయపాలెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త :*
తన జీవితంలో తండ్రి తర్వాత తండ్రి సమానులు, గురువు స్దానం పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు చావా శివరామకృష్ణ సోమవారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఆయన జన్మదిన వేడుకలను అభిమానులు, పార్టీ కార్యకర్తలు నడుమ ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ.... పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఏకతాటిపై నడిచి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్దులు గెలుపునకు కృషి చేయాలని కోరారు. తొలుత కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాపనాయక్, కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, రఫీ, కో ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్, ఉప సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్, బత్తుల రవి కుమార్, నెల్లూరి భద్రయ్య, పోట్ల ప్రవీణ్, తాటికొండ కిరణ్, జడల నగేష్, పోట్ల కిరణ్, షేక్ సైదా, షేక్ ఇమామ్, అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై పటిష్ట పర్యవేక్షణ ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక**






**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 16 – ప్రభాతవార్త:**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై పటిష్ట పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై అన్ని శాఖల అధికారుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల విధులు కేటాయింపు జిల్లా ట్రెజరీ అధికారి కార్యాలయం నుంచి ప్రభుత్వ సిబ్బంది డేటా తీసుకోవాలని, ఎన్నికల విధులు ఎంతో ప్రధానమైనవని, ఎవరికీ మినహాయింపు లేదని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటుందని, 24 గంటలు పటిష్ట ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లోను, ప్రభుత్వ ఆస్తులపై ఉన్న రాజకీయ పార్టీల పోస్టర్లు, ఫోటోలను, ఫ్లెక్సీలను తొలగించాలని చెప్పారు. సెక్టోరియల్ అధికారులుగా విధులు కేటాయించిన సిబ్బంది వారి వారి పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి వసతులను పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లుంటే తక్షణమే నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్ రాజు, డీఆర్వో రవీంద్రనాథ్, జెడ్పీ సీఈవో విద్యాలత తదితరులు పాల్గొన్నారు.

## సంతానలక్ష్మి అలంకారంలో అమ్మవారు దర్శనం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని దేవీశరన్న వరాత్రి మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో అమ్మవారు సంతాన లక్ష్మి అలంకారంలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అష్టోత్తర శతనామావళితో కుంకుమ పూజ తదితర కార్యక్రమా లను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సంతానలక్ష్మీ అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. లక్ష్మీనగరం లోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు కామాక్షి దేవీ అలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు. ములకపాడు, నడికుడి, బండిరేవు తదితర కార్యక్రమాల్లో రెండవ రోజు మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామంలో అమ్మవారికి పంచామృతాభిషేకములు, కుంకుమార్చనకార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు.

## ఆయుర్వేద చికిత్సపై ప్రజలకు అవగాహన

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ఆర్లగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డా. ఈ. ఉషా రాణి ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఉన్న పూజారిగుంపు, పోన బోయినవారిగుంపు తదితర గ్రామాల్లో సోమవారం ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆయుర్వేద చికిత్సపై అవగాహన కల్పించారు. శిభిరంలో వచ్చిన ప్రజలకు కీళ్ళ వాతం, సంది వాతం, చర్మరోగాలు, గ్యాస్ ట్రబల్, జ్వరం, కడుపు ఉబ్బరం, కడుపులో మంట, అజీర్ణం, మల బద్ధకం, రక్తహీనత, స్త్రీ సంబంధిత వ్యాధిగ్రస్తులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిభిరాలలో సుమారు 80 మంది రోగులకు ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది ఈశ్వరి, ఆశావర్కర్ సుభద్ర పాల్గొన్నారు.

## పనుల పురోగతిపై నివేదికలు అందజేయాలి





**- గ్రీవెన్స్‌లో విజ్ఞప్తులు స్వీకరించిన కలెక్టర్**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 16 – ప్రభాతవార్త:**

పనుల పురోగతిపై నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ప్రజావాణి, ఇంజనీరింగ్ పనులు పురోగతి, ఐడీవోసీ కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు, అంగన్‌వాడీ కేంద్రాల్లో రెయిన్ హార్వెస్టింగ్, స్ట్రక్చర్ తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి తగు చర్యల నిమిత్తం ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ ఏశారు. అన్ని ఇంజనీరింగ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు వారి వారి శాఖాపరంగా చేపట్టిన పనుల ప్రగతిపై నివేదికలు అందజేయాలని అన్నారు. గ్రౌండింగ్ చేసి జరుగుతున్న పనులపై మాత్రమే నివేదికలు అందజేయాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నూతనంగా ఎలాంటి పనులు చేపట్టడానికి అనుమతి లేదని, బయోమెట్రిక్ హాజరు తప్పని సరిగా వేయాలని, కొన్ని శాఖల్లో బయోమెట్రిక్ హాజరుశాతం తక్కువగా నమోదు కావడం పట్ల ఆయా శాఖల అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలని కలెక్టరేట్ ఏవోకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్ రాజు, డీఆర్వో రవీంద్రనాథ్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రూ.13 లక్షల నగదు స్వాధీనం చేసుకున్న వన్‌టౌన్ పోలీసులు

**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:**

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున భారీ మొత్తంలో నగదు తరలింపు జరగకుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు అన్ని ప్రధాన కూడళ్లలో వాహనాల చెకింగ్‌ను విస్తృతంగా చేపట్టారు. సోమవారం కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కరుణాకర్ ఆదేశాల మేరకు సిబ్బంది కొత్త గూడెం రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా రామవరం ప్రాంతానికి చెందిన పాలమూరి రాంచందర్ అనే వ్యక్తి తన వాహనంలో ఉన్న రూ.13 లక్షల నగదును పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించి సరైన ఆధారాలు చూపకపోవడంతో పోలీసులు ఆ నగదును సీజ్ చేసినట్లు సీఐ కరుణాకర్ చెప్పారు.

## రెండవ రోజు సంతానలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మవారు

**-సామూహిక కుంకుమ పూజలు నిర్వహించిన మహిళా భక్తులు**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవ ప్రయుక్త విజయదశమి శ్రీరామాయణ పారాయణ మహోత్సవాలు భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో అం గరంగవైభవంగా జరు గుతున్నాయి. ఈ శరన్నవరాత్రి మహోత్సవాల్లో దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ సన్నిధిలో అమ్మవారు అష్టలక్ష్మి అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారు. కాగా సోమవారం రెండవ రోజు అమ్మవారు సంతానలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వేదపండితులు కృష్ణమాచార్యులు మాట్లాడుతూ .. సంతానలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం వలన సంతాన భాగ్యంతో పాటు విద్యాబుద్ధులు కూడా అందుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు శ్రీలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో అభిషేకం, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు దేవస్థాన ఆవరణంలోని చిత్రకూటమండపంలో సామూహిక శ్రీరామాయణ పారాయణము, మధ్యాహ్నం 3.30 గంటల నుండి 5 గంటల వరకు శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, సాయంత్రం 5.30 గంటల నుండి 7 గంటల వరకు విశేష దర్బారు సేవ, నివేదన మహామంత్రపుష్పము ప్రసాద గోష్టి, 7 గంటల నుండి 8.30 గంటల వరకు చిత్రకూట మండపంలో శ్రీరామయాణ ప్రవచనము నిర్వహించారు. రాత్రి 7.30 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీ స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



సోమవారం ఐటీడీఏ సమావేశం మందింరంలో నిర్వహించిన గిరిజన దర్బాల్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశించారు. సోమవారం గిరిజన దర్బార్‌లో అర్జీలు పోడు భూముల సమస్యలు, పట్టా భూములకు రైతుబంధు రుణాలు, పోడు పట్టాల కొరకు భూసమస్యలు గిరిజన గురుకుల పాఠశాల ఈఎంఆర్ఎస్ పాఠశాలలో సీట్ల కొరకు, ఉద్యోగ అవకాశాల కొరకు, గిరిజన గ్రామాల్లో మంచినీరు రావట్లేదని గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి గిరిజనులరే విడతల వారీగా తప్పనిసరిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించటానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయం భద్రాచలం నుండి జారీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ గరుకులం ఇంచార్జ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిటిఆర్ ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, ఏడి అగ్రికల్చర్ ఉదయభాస్కరన్, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, గురుకులం ఏవో నరేందర్, ఎస్‌డిసి నుంచి వెంకటేశ్వర్లు, ఎల్‌టిఆర్ నుంచి బాలమల్లు, డిఎంహెచ్ఓ నుంచి ప్రసాద్, మణికుమార్, నాగభుషణం, అపర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.